Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 215 విశాఖపట్నం, 08 జూన్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎన్నికల ప్రక్రియలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి జర్నలిస్టులు ఎంతో సహకరించారని, పొరపాట్లు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని, వారి సహకారం మరువలేనదని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఎన్నికల జాబితా రూపకల్పన, సవరణ ప్రక్రియకు సంబంధించి అనేక కథనాలు ప్రచురించటం ద్వారా పొరపాట్లను సవరించేలా యంత్రాంగానికి మార్గదర్శకం చేశారని అన్నారు. వివిధ మార్గాల్లో జిల్లా యంత్రాంగానికి సహకారం అందించిన మీడియా మిత్రులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సజావుగా, విజయవంతంగా జరిగిన నేపథ్యంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జర్నలిస్టులు అందించిన సహకారాన్ని, సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఎన్నో విధాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి యంత్రాంగం తరపున అనేక విధాలుగా కృషి చేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చాలా మందికి హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించామని, ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. సంజీవని

(మిగతా 2లో)

## ప్రధాని మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారు : చంద్రబాబు

దిల్లీ: ఎన్డీయేను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రధాని మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. దిల్లీలో ఎన్డీయే ఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సరైన సమయంలో సరైన నాయకత్వం భారత్‌కు అందివచ్చిందని చెప్పారు.

"ఎన్నికల ప్రచారం నుంచి చివరి వరకు మోదీ కష్టపడ్డారు. ఏపీలోనూ 3 బహిరంగసభలు, ర్యాలీల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో 90 శాతం స్థానాలు గెలిచాం. విజనరీ నాయకుడి నేతృత్వంలో భారత్ అభివృద్ధిలో ముందుంది. దూరదృష్టి కలిగిన మోదీ.. ఆర్థిక వ్యవస్థను పరుగులు తీయించారు. భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధాని కావడంతో దేశం పురోభివృద్ధి సాధించింది. మేకిన్ ఇండియాతో భారత్‌ను ఆయన



వృద్ధిపథంలో నడిపారు. ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారు. మోదీ నాయకత్వంలో దేశం పేదరిక రహితంగా మారుతుంది. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

ఈ సందర్భంగా జేడీయూ నేత, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. ఇకపై తాము ఎల్లప్పుడూ మోదీ వెంటే ఉంటామని చెప్పారు. "గత పదేళ్లలో మోదీ దేశానికి ఎంతో సేవ చేశారు. బిహార్‌కు ఉన్న పెండింగ్ పనులను రానున్న ఐదేళ్లలో పూర్తి చేస్తారనే

(మిగతా 2లో)

## ఏపీలో ముగ్గురు ఐఏఎస్ అధికారుల బదిలీ



రేవు ముత్యాల రాజు



పూనం మాలకొండయ్య

ఏపీలో నూతన ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో, అధికార యంత్రాంగంలో మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. పూనం మాలకొండయ్య, రేవు ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తాలను బదిలీ చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారిణి పూనం మాలకొండయ్య ప్రస్తుతం సీఎంవోలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆమె జూన్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఇక, రేవు ముత్యాలరాజు సీఎంవోలో కార్యదర్శి హోదాలో ఉండగా, నారాయణ భరత్ గుప్తా అదనపు కార్యదర్శిగా ఉన్నారు.

ఈ ముగ్గురు ఐఏఎస్ అధికారులు జీఏడీ (సాధారణ పరిపాలన శాఖ)కి రిపోర్టు చేయాలని కొత్త సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎస్ జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లడంతో కొత్త సీఎస్‌గా నీరభ్ కుమార్ బాధ్యతలు అందుకున్న సంగతి తెలిసిందే.

## కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంది: ముఖేశ్ కుమార్ మీనా



ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల క్రతువు ముగిసింది. మే 13న పోలింగ్ జరగ్గా, జూన్ 4న కౌంటింగ్ జరిగింది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఘనవిజయం సాధించగా, వైసీపీ ఘోర పరాజయం చవిచూసింది. ఫలితాలు కూడా వెల్లడి కాగా, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసింది.

ఈ నేపథ్యంలో, ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా నేడు కుటుంబం సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగిందని, ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు పూర్తి చేశామని చెప్పారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసిందని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు.

ఎన్నికలు సాఫీగా పూర్తి కావడంతో వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు తీసుకునేందుకు తిరుమల వచ్చామని వెల్లడించారు. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.

## వైసీపీకి మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు గుడ్‌బై!



మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు వైసీపీకి గుడ్‌బై చెప్పారు. తన రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. తాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేశానని.. 2014లో తనకు చంద్రబాబు రాజకీయంగా అవకాశం ఇచ్చి ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. 2014లో ఏపీలో తొలి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసేందుకు అవకాశం కల్పించిన టీడీపీ బాస్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

అయితే, దురదృష్టవశాత్తూ కొన్ని కారణాలతో టీడీపీలో కొనసాగలేకపోయినందుకు ఎప్పుడూ బాధపడుతూనే ఉంటానని తెలిపారు. మళ్లీ చంద్రబాబు నాయకత్వంలో పనిచేసేందుకు ఎన్నోసార్లు ప్రయత్నించినా సఫలం కాలేదని వాపోయారు. ఇక వైఎస్ జగన్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం తెస్తానన్న మాటలు నమ్మి తాను వైసీపీలో చేరినట్లు తెలిపారు. కానీ, ఈ ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు ఆయనను తిరస్కరించారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబు వల్లనే సాధ్యమవుతుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు అఖండ విజయం ఇచ్చారని ప్రశంసించారు.

మరోవైపు మంద కృష్ణమాదిగ 40 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారని, ఇప్పుడు ఆ అంశం ముగింపునకు వచ్చిందని భావిస్తున్నానని రావెల అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు ఇద్దరూ వర్గీకరణకు మద్దతు తెలిపారని, అందుకే వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని స్పష్టం చేశారు. సామాజిక సేవ చేస్తూనే.. వర్గీకరణ అంశం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. దానికి అనుకూలంగా ఉన్న పార్టీలో చేరే విషయాన్ని ఆలోచిస్తానని తెలిపారు.

ఇదిలాఉంటే.. 2014 ఎన్నికల్లో గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన రావెల కిశోర్‌బాబు.. చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. అయితే 2019 ఎన్నికల ముందు జనసేనలో చేరి ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆయన బీజేపీలో చేరారు. ఆ తర్వాత ఆ పార్టీకి కూడా రాజీనామా చేసిన ఆయన.. కేసీఆర్

(మిగతా 2లో)

## దక్షిణాది రాష్ట్రాలు ఎన్డీయేను ఆదరించాయి: మోదీ



దిల్లీ: 'ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని అన్నారు నరేంద్రమోదీ. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో తమ కూటమి లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు.

**ఇక ఎన్డీయే అంటే అర్థమిదే..**

"గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడు సార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం. దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం" అని మోదీ అన్నారు. ఇక ఎన్డీయే అంటే 'న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు.

**దక్షిణాదిలో బలం పెరిగింది..**

"దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలకు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టింది"

(మిగతా 2లో)

## ఏపీ ప్రజలకు అలెర్ట్..
## పిడుగులతో కూడిన వర్షాలు



రుతుపవనాల ఉత్తర పరిమితి ఇప్పుడు రత్నగిరి, షోలాపూర్, మెదక్, భద్రాచలం, విజయనగరం, ఇస్లాంపూర్ గుండా కొనసాగుతుంది. రానున్న 3-4 రోజుల్లో నైరుతి రుతుపవనాలు మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి, మహారాష్ట్రలోని మరికొన్ని భాగాలు (ముంబయితో సహా), తెలంగాణ, కోస్తా ఆంధ్ర ప్రదేశ్ లోని మిగిలిన భాగాలు, దక్షిణ ఛత్తీస్‌గఢ్ % డ% దక్షిణ ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య బంగాళాఖాతములోని మరిన్ని ప్రాంతాలు, వాయువ్య బంగాళాఖాతంలోని మిగిలిన భాగాలలోకి వ్యాపించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఇక ఉత్తర రాయలసీమ & పరిసర ప్రాంతాలపై గల సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉన్న ఉపరితల అవర్తనము ఇప్పుడు దక్షిణ తెలంగాణ & పొరుగు ప్రాంతం పై కొనసాగుతున్నది. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ & 5.8 కి.మీ మధ్యగల గాలి కోత ఇప్పుడు దాదాపు 16ఎన్ వెంబడి నడుస్తుంది.

శుక్రవారం, శనివారం, ఆదివారం :- తేలికపాటినుండి మోస్తరు

(మిగతా 2లో)

## కవితకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆరెస్స్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ జూన్ 7 వరకూ పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల మొదట్లో తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా మరోసారి ఆమెకు బిగ్ షాక్ తగిలింది. సీబీఐ ఛార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఆమె జ్యుడీషియల్ కస్టడీని పొడిగింది.

అవును... ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టై జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న బీఆరెస్స్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరో షాక్ తగిలింది. ఇందులో భాగంగా ఆమె కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మళ్లీ పొడిగించింది.

(మిగతా 2లో)

## ఏపీ కొత్త సీఎస్‌గా నీరభ్ కుమార్ ప్రసాద్

ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ నియమితులయ్యారు. ఏపీ కేడర్‌కు చెందిన ఆయన 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. తాజాగా నీరభ్ కుమార్ ప్రసాద్‌ను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ప్రస్తుత సీఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

ఇక నీరభ్ కుమార్ ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వెళ్లారు. నీరభ్ కుమార్ ప్రస్తుతం రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.



మరోవైపు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి సమయం దగ్గర పడుతుండడంతో సీఎంఓ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర సీఎంఓ బాధ్యతలు చూడనున్నారు. ఆయనను ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది.

ఇదిలాఉంటే.. జవహర్ రెడ్డిపై వైసీపీకి అనుకూలంగా పని చేశారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. జవహర్ రెడ్డి రాజధాని పేరుతో విశాఖపట్నం, భోగాపురం సమీపంలోని రైతుల భూములను అక్రమంగా

(మిగతా 2లో)



## పర్యావరణపరిరక్షణ పై అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం మజ్జిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శపర్యావరణ పరిరక్షణ పై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. మాజిక్ బస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో విద్యార్థులచే పర్యావరణం చార్టు లు తయారు చేయించడం, బొమ్మలు వేయించడం, మొక్కలు నాటించడం జరిగిన తరువాత పర్యావరణం పై విద్యార్థులు మాట్లాడారు. వారిలో ముగ్గురిని ఎంపిక చేసిన నిర్వాహకులు బహుమతులను అందజేశారు. కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి వల్లభదాసు బాలాజీ, పాఠశాల కమిటీ అధ్యక్షులు లక్ష్మణ రావు, సచివాలయ సామాజిక వైద్య అధికారిణి రాజేశ్వరి, ఏఎన్ఎం రమణమ్మ మాజిక్ బస్ నిర్వాహకులు డి రమేష్, సభ్యులు శారదా, దుర్గ, రమ్య, రమణమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయంలో మహిళా పోలీసు ఆత్మహత్యాయత్నం

మునగపాక, (విశాఖ సమాచారమ్): మునగపాక సచివాలయంలో సిబ్బంది మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. గురువారం సచివాలయంలోనే ఓ ఉద్యోగిని మనస్తాపానికి గురై ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగపాక రెండో నంబరు సచివాలయంలో ఏఎన్ఎంగా ఓ మహిళ విధులు నిర్వహిస్తోంది. ఒకటో నంబరు సచివాలయంలోని మహిళా పోలీస్ తన గురించి పలువురి వద్ద వ్యతిరేకంగా మాట్లాడిందని సమాచారం తెలుసుకొన్న ఆమె వార్డు సభ్యుడు బొడ్డేడ అప్పలనాయుడు, మరికొంతమంది పెద్దలకు విన్నవించింది. దీంతో వారంతా సచివాలయానికి వచ్చి మహిళా పోలీస్‌ను నిలదీశారు. ఏఎన్ఎం గురించి ఎందుకు నిందలు మోపుతున్నావని ప్రశ్నించారు. ఆమె మాటలను గ్రామపెద్దలు వినకపోవడంతో మనస్తాపానికి గురై సచివాలయం మొదటి అంతస్తులోకి వెళ్లి తలుపులు వేసుకొని చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకొనే ప్రయత్నం చేసింది. గమనించిన సిబ్బంది వెంటనే తలుపులు పగలకొట్టి ఆమెను కిందకు దించారు. దాంతో ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడింది. సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలతో మమేకమవాల్సిన సచివాలయ సిబ్బంది ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొని వీధికెక్కడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరి రక్షణ కు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీ పురం జిల్లా రవాణా శాఖ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నువ్వు పురస్కరించుకొని ఐఆర్పిడబ్ల్యూఏ సంస్థ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి సి.మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనరు జిల్లా రవాణా శాఖ ఆఫీస్ ఆవరణంలో మొక్కలు నాటే కార్య క్రమం జరిగింది ఈ సందర్భంగా జిల్లా రవాణా రవాణా శాఖ అధికారి మల్లికా ర్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనలను కాపాడుతుందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి నీ కాపాడాలని అంతేకాకుండా కాలుష్య నివారణకి ఎంత దోహదపడుతుందని ఆయన ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మంచుపల్లి శ్రీరాము మూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణం పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల శ్రద్ధ చూపాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జట్టు ట్రస్టు పద్మజ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కలిగి ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు వాడకాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎన్ రమేష్ కుమార్ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ , ఏ వరప్రసాద్, జి సీతారం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్. పుణ్యవతి . కాశీరాం నాయక్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ . సీతం కాలేజ్ బీటెక్ విద్యార్థిని విద్యార్థులు. హాజరైనారు. ఐఆర్పిడబ్ల్యూఏ సిబ్బంది జానీ శ్రీరామ్ కిరణ్, ఐఆర్పి డబ్ల్యూఏసంస్థ డైరెక్టర్ ప్రకాష్ మొదలగునవారు హాజరైనారు.

## ప్రపంచ బ్యాంక్ సూచీల్లో విశాఖ పోర్టుకు 18వ స్థానం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ బ్యాంక్ రూపొందించిన కంటైనర్ పోర్టు పనితీరు సూచీలో విశాఖపట్నం పోర్టు 18వ స్థానాన్ని సాధించి నూతన అధ్యాయాన్ని సృష్టించింది. విశాఖ కంటైనర్ టెర్మినల్ ఈ నూతన మైలు రాయిని చేరుకోవడంలో ప్రతిభను కనబరిచింది. కంటైనర్ పోర్టు పనితీరు సూచీలను లెక్కించడంలో పూర్తిగా నౌక బెర్తింగ్‌పై దృష్టి పెడుతుంది. పోర్టులు కంటైనర్ పోర్టులను ఎలా నిర్వహిస్తాయనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాయి. ఈ సూచీల ద్వారా వ్యాపారస్తులు ఏ పోర్టును ఎంపిక చేసుకోవాలో నిర్ణయించుకునే అవకాశం కలుగుతుంది. షిప్ యజమానులు పోర్టు సామర్థ్యం, నౌక టర్న్ అరౌండు సమయాల్ని ఎంతో ముఖ్యమైన ప్రమాణాలుగా పరిగణిస్తారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడంలో టెర్మినల్ ఆపరేటర్లతో కలిసి పోర్టు సంయుక్తంగా చేపట్టిన చర్యలే వీసీటీపీఎల్ పురోగతిలో కీలకం అయ్యాయి. విశాఖ కంటైనర్ టెర్మినల్ సాధించిన ఘనతను దృష్టిలో ఉంచుకొని పోర్టు రివార్డును ప్రకటించింది. ఈ అసాధారణ విజయాన్ని రైల్వేలు, కస్టమ్స్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం అభినందించాయి. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విశాఖ పోర్టు సరుకు రవాణా అత్యంత ప్రభావంతమైన పనితీరును కనబరిచి మేజర్ పోర్టులలో 4వ స్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండు నెలల్లోనే సరుకు రవాణా 13.5 శాతం వృద్ధి కనబరచింది. విశాఖపట్నం పోర్టు సాధించిన ఘనతపై కేంద్ర పోర్టులు, నౌక, జల రవాణా మంత్రిత్వ శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ఘనతను సాధించడంలో ముఖ్య పాత్ర పోషించిన పోర్టు చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తును కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా ప్రశంసించింది.

| | |
|---|---|
| పంచాంగం | శనివారం 08-06-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>ఉత్తరాయణం, గ్రీష్మరుతువు<br>జ్యేష్ఠమాసం |
| తిథి | : శు. విదియ సా. 04.10 |
| నక్షత్రం | : ఆరుద్ర రా. 08.51 |
| వర్జ్యం | : లేదు |

## మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఇంటి వద్ద ఉద్రిక్తత

ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానంటూ ప్రకటించిన నాని.... మాట నిలబెట్టుకోవాలంటూ డిమాండ్.

తెలుగు యువత శ్రేణులను అడ్డుకున్న పోలీసులు.... పరస్పరం కాల్చేసుకుంటామని వన్ టౌన్ సీఐ శ్రీనివాస్ వ్యాఖ్యలు.

పోలీస్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన తెలుగు యువత నేత పొట్లూరు దర్శిత్....

పోలీసులను తోసుకుంటూ కొడాలి నాని ఇంటికి వెళ్లేందుకు యత్నం.

తెలుగు యువత శ్రేణులను అడ్డుకున్న పోలీసులు.

పోలీసులు....తెలుగు యువత శ్రేణులు మధ్య తీవ్ర వాగ్వాదం.

కొడాలి నాని ఇంటిపై రాళ్లు..... గుడ్లు విసిరిన టిడిపి శ్రేణులు.

జై చంద్రబాబు అంటూ కోడాలి నాని ఇంటి వద్ద టపాసులు కాల్చిన తెలుగు యువత.

డౌన్ డౌన్ కొడాలి నాని అంటూ నినాదాలు.

గుడివాడలో కొడాలి నానికు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది..... ట్రైలర్ మాత్రమే సినిమా ముందు ఉంది

చంద్రబాబు సీఎం అయితే రాజకీయ సన్యాసం చేస్తానని చాలెంజ్ చేశాడు..... మాజీ ఎమ్మెల్యే నాని మాట నిలబెట్టుకోవాలి.

రాజకీయ సన్యాసం చేస్తానన్నావ్.... శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చాం దమ్ముంటే బయటికి రా.....

బొచ్చు పీకుతారా అన్నావ్ వచ్చి మాకు సమాధానం చెప్పు....

అధికారం లేకుంటే నీ బతుకు కుక్కలు చింపిన ఇస్తరి .... ఎవరిస్తారు రండి అని రెచ్చగొట్టావు....

నీ బతుక్కు చంద్రబాబు అవసరం లేదు.... తెలుగు యువత వస్తే.... ఇంట్లో దాక్కున్నావ్ -

టిడిపిను నామరూపాలు లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలికాడు...

## మేయర్ పీఠంపై కూటమి కన్ను

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగరపాలక సంస్థ పాలకవర్గంపై కూటమిలోని తెదేపా నాయకుల్లో చర్చ మొదలైంది. ప్రస్తుతం వైకాపాకు ఎంతమంది కార్పొరేటర్లున్నారు? తెదేపా తరఫున ఎంతమంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు? జనసేన, భాజపా జతైతే మేయర్ పదవి దక్కించుకోవటానికి ఇంకా ఎంతమంది అవసరమన్న లెక్కలు వేస్తున్నారు. జీవీఎంసీలో వైకాపాకు తిరుగులేని మెజారిటీ ఉన్నా ప్రభుత్వం మారటంతో కార్పొరేటర్లు వైకాపాలోనే ఉంటారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

జీవీఎంసీలో 98 స్థానాలకుగాను ప్రస్తుతం 97 మంది కార్పొరేటర్లున్నారు. తెదేపాకు 29, జనసేనకు ముగ్గురు, భాజపా, సీపీఎం, సీపీఐలకు ఒక్కొక్కరు, ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లున్నారు. మిగతా 57 మంది వైకాపా కార్పొరేటర్లే. జీవీఎంసీ పరిధిలో ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నారు. అనకాపల్లి జిల్లా తెదేపా ప్రజాప్రతినిధులు జీవీఎంసీకి ప్రాతినిధ్యం వహిస్తామని ఎంపిక చేసుకుంటే మరో ఎమ్మెల్యే, ఎంపీ పెరుగుతారు. వారిద్దరూ జిల్లా పరిషత్తుకు వెళతామంటే వారికి జీవీఎంసీలో ప్రాతినిధ్యం ఉండదు. వీరితోపాటు ఇద్దరు తెదేపా ఎమ్మెల్సీలున్నారు. వైకాపాకు పండుల రవీంద్రబాబు, వరుదు కల్యాణి (ఎమ్మెల్సీలు) మద్దతివ్వనున్నారు. తెదేపాకు జనసేన భాజపా, స్వతంత్ర కార్పొరేటర్లు మద్దతిస్తే 40 మంది కార్పొరేటర్లవుతారు. శాసన సభ్యులు, ఎంపీలు కలిసి పదిమంది మద్ద తిస్తే తెదేపా మేయర్ అభ్యర్థికి 51 ఓట్లు వస్తాయి. వైకాపాలో అసంతృప్తితో పలువురు కార్పొరేటర్లను తీసుకుంటే మేయర్ పీఠాన్ని తెదేపా కైవసం చేసుకోవచ్చని చర్చ సాగుతోంది.

నాలుగేళ్లుండాలని..: వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక సంస్థల్లో మేయర్ నాలుగేళ్లుండేలా చట్టాన్ని చేశారు. దీంతో మరో ఏడాది పాటు మేయర్‌కు ఎలాంటి ఢోకా లేదు. తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత చట్టాన్ని సవరించి అవిశ్వాసానికి మూడేళ్ల కాలపరిమితి పెడితే కచ్చితంగా వైకాపా మేయర్ పీఠాన్ని వదులుకోవాల్సి ఉండొచ్చని భావిస్తున్నారు.

## వల్లభనేని వంశీ ఇంటి వద్ద టీడీపీ నేతల ఆందోళన

విజయవాడ గాయత్రి నగర్ లోని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇంటి వద్ద టీడీపీ నేతలు శుక్రవారం ఆందోళన.

కారుపైకి ఎక్కి వంశీ బయటికి రావాలంటూ నినాదాలు చేశారు.

అధికారంలో ఉండగా తమపై అక్రమ కేసులు బనాయించడంతో ఆందోళనకు దిగిన టీడీపీ నాయకులు

నారా లోకేశ్, చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగ ప్రవేశం.

(మొదటి పేజీ తరువాయిలు)

### ఎన్నికల ప్రక్రియలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది

నిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సాయం కూడా అందించామని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాల జారీ ప్రక్రియకు సంబంధించి పలు సమావేశాలు నిర్వహించి సానుకూల నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ఇప్పటికే పలు దఫాలుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, జూలై ఒకటో తారీఖు నుంచి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా అవకాశం కల్పించనున్నామని స్పష్టం చేశారు. ఆగస్టు నుంచి జర్నలిస్టుల హెల్త్ స్కీంకు సంబంధించి ప్రీమియం రెన్యువల్ కూడా చేస్తామని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియకు సంబంధించి కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. అలాగే జిల్లాకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టామని, దానిలో భాగంగా పెట్రోలియం ఔట్ లెట్లు ఏర్పాటు చేశామని వివరించారు. సీఎస్సార్ నిధులు సుమారు రూ.18 కోట్లతో కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆధునిక వసతులు కల్పించామని, పలు అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రూ.10.82 కోట్లు వినియోగించి పలు వసతి గృహాల్లో ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి, ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆత్మీయ సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

**మీడియా ప్రశంసనీయ పాత్ర పోషించింది : పోలీస్ కమిషనర్**

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో మీడియా ప్రశంసనీయ పాత్ర పోషించిందని, ప్రతినిధులు యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ పేర్కొన్నారు. మీడియా కథనాలకు అనుగుణంగా అనేక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మీడియా అనేక రూపాల్లో కథనాలను ప్రచురించిందని, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిందని ఉద్ఘాటించారు. జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభించాయని, పరిశీలకులు ఇచ్చిన నివేదికలు కూడా సానుకూలంగా ఉన్నాయని గుర్తు చేశారు. పోలీస్ శాఖ నుంచి ఎప్పటికప్పుడు పలు చర్యలు చేపట్టామని, పెట్రోలింగ్ బృందాలు, స్ట్రైకింగ్ బృందాలతో శాంతిభద్రతలను పరిరక్షించామని సీపీ పేర్కొన్నారు.

ఆత్మీయ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్, సీపీ, జాయింట్ కలెక్టర్ జర్నలిస్టులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్లు శేషశైలజ, అఖిల, సీతారామ మూర్తి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్. వి. రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారు : చంద్రబాబు

నమ్మకం ఉంది. మీతో (మోదీ) కలిసి పనిచేసేందుకు మేమంతా ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది" అని నీతీశ్ అన్నారు. అనంతరం ఇండియా కూటమిపై నీతీశ్ విమర్శలు గుప్పించారు. "ఆ కూటమి దేశానికి చేసిందేమీ లేదు. ఇటీవలి ఎన్నికల్లో కొన్ని స్థానాలు గెలిచారేమో.. కానీ వచ్చే ఎన్నికల్లో మొత్తంగా ఓడిపోతారు. దానిపై మాకు ఎలాంటి సందేహం లేదు" అని నీతీశ్ అనగానే మోదీ సహా అక్కడున్నవారంతా నవ్వులు చిందించారు.

ఈ సమావేశంలో లోక్‌సభాపక్ష నేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. ఈ మేరకు తీర్మానం పెట్టగా తెదేపా అధినేత చంద్రబాబు, నీతీశ్, ఇతర ఎన్డీయే భాగస్వామ పార్టీల నేతలు సమర్థించారు. అనంతరం తమ కూటమి నాయకుడిగా మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించారు.

### వైసీపీకి మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు గుడ్‌బై!

సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొంత కాలం తర్వాత బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి.. వైసీపీలో చేరారు. ఇప్పుడు ఆ పార్టీకి కూడా రావెల కిషోర్‌బాబు రాజీనామా చేశారు.

### దక్షిణాది రాష్ట్రాలు ఎన్డీయేను ఆదరించాయి: మోదీ

అని మోదీ కొనియాడారు.

**ఇది ఎన్డీయే ఘన విజయం..**

"2024 ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. కానీ, మనకు ఓటమి లేదని దేశ ప్రజలకు తెలుసు. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటాపంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నా" అని మోదీ చురకలంటించారు.

**మరో పదేళ్లయినా కాంగ్రెస్ 100 దాటదు..**

"కాంగ్రెస్ చాలా వేగంగా పతనమవుతోంది. పదేళ్ల తర్వాత కూడా ఆ పార్టీ గుణపాఠాలు నేర్చుకోలేదు. ఇప్పటికీ తన శక్తి సామర్థ్యాలను తెలుసుకునే ప్రయత్నం చేయట్లేదు. కాంగ్రెస్ హయాంలో వారి సొంత ప్రధానినే అవమానించారు. ఆయన నిర్ణయాలను లెక్క చేయలేదు. గత మూడు ఎన్నికల్లో వారికొచ్చిన స్థానాలు.. ఈ ఒక్క ఎన్నికల్లో మేం సాధించిన సీట్ల కంటే తక్కువే. మరో పదేళ్లయినా ఆ పార్టీ 100 స్థానాల మార్క్‌ను దాటలేదు" అని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

### ఏపీ ప్రజలకు అలెర్ట్.. పిడుగులతో కూడిన వర్షాలు

వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30 , 40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-**

శుక్రవారం :- తేలికపాటినుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30, 40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

శనివారం, ఆదివారం :- తేలికపాటినుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30 , 40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది .

**రాయలసీమ :-**

శుక్రవారం :- తేలికపాటినుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30- 40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

శనివారం, ఆదివారం :- తేలికపాటినుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30-40 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది.

### కవితకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

ఇందులో భాగంగా ఈ నెల 21వరకూ జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తున్నట్లు తెలిపింది.

దీంతో... ప్రస్తుతానికి మరో రెండు వారాల పాటు కవిత జైలులోనే ఉండనున్నారు. ఈ సమయంలో ఆమె కోర్టుకు ఒక విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా... జైల్లో చదువుకోవడానికి కవిత ప్రత్యేకంగా తొమ్మిది పుస్తకాలను కోరారు. ఈ నేపథ్యంలో... కవిత విజ్ఞప్తిని కోర్టు మన్నించింది. ఆమెకు కోరిన ఆ 9 పుస్తకాలు అందించాలని ఆదేశించింది!

కాగా... ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో పీ.ఎం.ఎ.ఏ సెక్షన్ 44, 45 కింది సప్లిమెంటరీ ఛార్జ్ షీట్ ను ఈడీ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి సుమారు 24 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు పేర్కొంది. ఇదే సమయంలో... ఇప్పటివరకూ 18 మందిని అరెస్ట్ చేశామని సీబీఐ వెల్లడించింది. ఇదే కేసులో శరత్ చంద్రారెడ్డి ఇచ్చిన వాంగ్మూలాన్ని ప్రస్తావించింది.

ఇక ఈ కేసుకు సంబంధించి మొత్తం 177 పేజీలతో ఛార్జ్ షీట్ ఫిర్యాదు కాపీని తయారు చేయగా... 36 మందిని ఈ కేసులో నిందితులుగా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చేర్చింది. ఈ క్రమంలోనే కవితను 32వ నిందితురాలిగా పేర్కొంది.

### ఏపీ కొత్త సీఎస్‌గా నీరభ్ కుమార్ ప్రసాద్

వైసీపీ నేతలకు కట్టబెట్టారని జనసేన నేత పీతల మూర్తి ఆరోపించారు. రైతులను బెదిరించి, వారి భూములను రాయించుకొని ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్ తెచ్చుకునట్టు పేర్కొన్నారు.

విశాఖ
సమాచారమ్
శనివారం 08-06-2024

## వైశాఖ అమావాస్య వైశిష్ట్యం?

సూర్యభగవానుడికి, ఛాయాదేవికి శనైశ్చరుడు వైశాఖమాసం అమావాస్య నాడు జన్మించాడు. అందుకే ఈ తిథి శనైశ్చర జన్మతిథి అని పిలవబడుతుంది. ఆ మహానుభావుడు బలమైన గ్రహముగా మారాడు. గ్రహాలకు రాజైన సూర్యభగవానుని పుత్రుడు. ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై, అదృష్టం కలిసి వస్తుంది.

ఆయన అనుగ్రహం మనము పొందాలి కదా? కాబట్టి, ఆయనకు ఉపచారాలు చేయాలి. లేకపోతే, అపచారం చేసినట్లు అవుతుంది. కనుక ఈ పితృతర్పణాది కార్యక్రమాలు చేసుకున్న తరువాత కానీ, లేదా లేచి సంధ్యావందనాదులు చేసుకున్న తర్వాత కానీ, నవగ్రహాలయానికి వెళ్ళండి, అక్కడ నవగ్రహాలకు ప్రదక్షిణ చేసి, శనైశ్చరుడికి ప్రత్యేకంగా అర్చన చేసుకోండి. అర్చన అంటే వీలుంటే ఆయనకు ఇష్టమైన నువ్వులను అభిషేకానికి ఇవ్వండి. లేదంటే ఆ ఆలయంలో ఎక్కడైనా ఒక పక్కన కూర్చుని (శనైశ్చరుడికి ఎదురుగుండా కూర్చో కూడదు కాబట్టి, ఆయనకు అటుపక్క గాని, ఇటుపక్క గాని కూర్చోండి) అనగా కోణంలో కూర్చోవాలి. అలా కూర్చొని ఈ క్రింది శ్లోకాన్ని చదవండి.

**శ్లో:-నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం।**
**ఛాయా మార్తాండ సంభూతం।**
**తం నమామి శనైశ్చరం॥**

వైశాఖమాసం అమావాస్య నాడు హనుమంతుడు సూర్యుడ్ని పట్టుకోడానికి ఆకాశానికి ఎగిరాడు. కాబట్టి, హనుమంతుని స్తోత్రము చేయండి, కథ వినండి.

ఎప్పుడూ ఏ అమావాస్య నాడైనా తలంటుకుని మాత్రం స్నానం చేయకూడదు, అభ్యంగనం పనికిరాదు. కేవలం శిరస్నానం చేస్తే చాలు. స్నానం చేసిన తరువాత, ఒకపెద్ద రాగిగిన్నె కానీ, ఇత్తడిగిన్నె కానీ, కంచుగిన్నె కానీ లేదా మట్టిమూకుడు కానీ పెట్టుకుని అందులో నిండా నీళ్లు తీసుకోండి, ఆ నీటిలో ఎర్రని పూలు, నల్లని పూలు, పసుపుపచ్చ పూలు వేయండి. ఈ పువ్వులు, నీళ్లు కలిపి రెండు చేతులలో ( దోసిలి) తీసుకుని మీ పితృదేవతలకు మూడు సార్లు వాళ్ళను మనసారా తలచుకుని అర్ఘ్యం విడిచి పెట్టండి. ( నీళ్లు విడిచిపెట్టెయ్యండి) , ఏదైనా వేరే పాత్రలో ఆ నీరు పోసెయ్యండి. అక్కడ అమ్మకి, నాన్నకి కాదు మీరు విడిచి పెట్టేది, మీ వంశాన్ని బాగు చేస్తున్న మహానుభావులైన పితృదేవతలకు, కాబట్టి ఆడ/మగ అనే తేడా లేకుండా, తల్లిదండ్రులు ఉన్నా లేకపోయినా ఈ తర్పణాలు మాత్రం విడిచిపెట్టవచ్చు.

పిండ ప్రదానాలు, తిలతర్పణాలు మాత్రం తల్లిదండ్రులు ఉన్న వాళ్ళు చెయ్యకూడదు.

ఇలా తర్పణాలు విడిచిపెట్టాక, యథాశక్తిగా ఇష్టదేవతలను పూజించండి.

సూర్యుడిని మాత్రం తప్పక పూజించండి. వీలుంటే నవగ్రహాలను పూజించండి, లేదా తలచుకోండి, ప్రదక్షిణలు మరియు పూజలు చేయండి.

**శనీశ్వరుడి జయంతి**

దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. ఎందుకంటే శని చెడు ప్రభావం మనమీద పడితే వృత్తి , వ్యక్తిగత జీవితాల్లో ఎన్నో అనర్థాలు జరుగుతాయి. అందుకే శని దేవుడిని నిర్లక్ష్యం చేయరాదు. వైశాఖ అమవాస్య రోజు, వారంలో ఒకరోజు అంటే శనివారం నాడు శనీశ్వరుడు గ్రహాల్ని పాలిస్తుంటాడు.

ఈయనను ఆరాధించడం వల్ల జీవితంలో వచ్చే అడ్డంకులు, సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా శనిదేవుడి ఆశీర్వాదంవల్ల అనుకున్న కోరికలు తీరుతాయి.

దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి శని దేవుడును ప్రసన్నం చేసుకోవాలి. అంటే తేలాభిషేకం చేసి, శాంతి పూజలు నిర్వహించాలి.

తాంత్రిక విద్యల ప్రభావం నుంచి రక్షణ కోసం హెూమం లేదా యజ్ఞాన్ని జరిపించాలి.

ప్రజలు తమ వేలికి గుర్రపు ఉంగరాన్ని ధరించడం లేదా ఇంటి వెలుపల దాన్ని వేలాడదీయడమో చేయాలి.

అంతేకాకుండా ఈ రోజు చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇవ్వాలి.

శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు.

నలుపు రంగు వస్తువులను దానం చేస్తే, మంచి జరుగుతుంది. అంటే నలుపు వస్త్రాలు, ఆవనూనె లాంటివి దానం చేయాలి.

శని గ్రహశాంతి కోసం మంత్ర స్తుతి,।

ప్రతి శనివారం ఈ మంత్రాన్ని పఠిస్తే శని బాధ కలగదు. ఈ మంత్రం వెనుక ఉన్న పురాణ గాథ ఇలా ఉన్నది. నల మహారాజు రాజ్యభ్రష్టుడై బాధపడుతున్నప్పుడు అతనికి శనిదేవుడు కలలో కనిపించి, ఈ మంత్రం ఉపదేశించాడు. ఈ మంత్రాన్ని పఠించిన నలమహారాజుకు తిరిగి పూర్వ వైభవం కలిగింది.

**క్రోడం నీలాంజన ప్రఖ్యం నీలవర్ణసమస్రజమ్**
**ఛాయామార్తాండ సంభూతం నమస్యామి శనైశ్చరమ్?**
**నమో అర్కపుత్రాయ శనైశ్చరాయ నీహార**
**వర్ణాంజనమేచకాయ శ్రుత్వా రహస్యం భవకామదశ్చ?**
**ఫలప్రదో మే భవ సూర్యపుత్రం నమోస్తు ప్రేతరాజాయ?**
**కృష్ణదేహాయ వై నమః?**
**శనైశ్చరాయ కరాయ**
**శుద్ధబుద్ధి ప్రదాయనే?**
**య ఏభిర్నామభి: స్తౌతి తస్య తుష్టా భవామ్యహమ్?**
**మదీయం తు భయం తస్య స్వప్నేపి న భవిష్యతి??**

నవగ్రహాల్లో శని దోషం ఎక్కువ అపకారం కలిగిస్తుంది. శని దోషం నుండి బయటపడేందుకు పైన ఉదహరించిన "క్రోడం నీలాంజన ప్రఖ్యం.." అనే శ్లోకాన్ని 11 సార్లు జపించి, తర్వాత కింది శ్లోకాన్ని 11 సార్లు జపించాలి.

**శన్యారిష్టే తు సంప్రాప్తే,**
**శనిపూజాంచ కారయేత్।**
**శనిధ్యానం ప్రవక్ష్యామి**
**ప్రాణి పీడోపశాంతయే॥**

ఈ రెండు శ్లోకాలను స్మరించడంతో బాటు, నవగ్రహాలకు తైలాభిషేకం చేయాలి.

ఇలా చేయడంవల్ల శని దోష బాధితులకు వెంటనే సత్ఫలితం కనిపిస్తుంది.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. VSKP-EL-C-T-182E, తేదీ. 31.05.2024

పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ నందు కనస్ట్రక్షన్ ఆర్గనైజేషన్ క్రింద వివిధ ఎలక్ట్రికల్ పనులుతోపాటు సర్వీసు భవనములు, స్ప్లిట్ ఎయిర్ కండీషనర్స్ యూనిట్స్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ తోసహా ప్రీ NI/NI కాలంలో తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు పనులు రెండు సంవత్సరాలు కాలం నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹ 73.32 లక్షలు, బయానా: ₹ 1,46,700/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 01.07.2024న 1530 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందినట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లుతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది. టెండరుదారులు/బిడ్డర్లు క్లాస్-III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి మరియు IREPS పోర్టల్ నందు తప్పక నమోదు చేసుకుని ఉండాలి. రిజిస్టర్ టెండరుదారు/బిడ్డరు మాత్రమే ఇ-టెండరింగ్ నందు పాల్గొనవలెను.

టెండరుదారుల సూచనలు అన్నింటిని టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు, చెక్ లిస్టులు, టెండరు డాక్యుమెంట్ యొక్క టెండరు ఫారం (రెండవ షీటు) చాప్టర్-2 పట్టిక-I నందలి పేరా-3.1 (అదనపు చెక్ లిస్టులు)తోసహా అన్నింటిని సమ్మతించినట్లు నిర్ధారించాలి. పట్టిక-B పరిశీలించాలి మరియు చార్టర్డ్ అకౌంటెంట్ చేత సంతకం చేయించి దాఖలు చేయాలి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (కనస్ట్రక్షన్)
PR-24/CH/24-25 విశాఖపట్నం

## ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి... సిఐటీయు డిమాండ్



పరవాడ, (విశాఖ సమాచారమ్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం భరణి కం గ్రామంలో శుక్రవారం పర్యటించి మండుటెండలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు పేస్లిప్లు ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదు ఎండవేడికి ప్రభుత్వం ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలని 30 శాతం వేసవి అలవెన్సు ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకి ఒకసారి పని చేసిన కూలి డబ్బులు ఇవ్వాలని సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం 600 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరణం కం ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గెలుపు, అంగరంగ వైభవంగా విజయోత్సవ వేడుక



పాడేరు, (విశాఖ సమాచారమ్): :జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య గారి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. గంగులయ్య గారు మాట్లాడుతూ, ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ధన్యవాదములు తెలియజేశారు.. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ విజయం ప్రజల గెలుపు అని, కచ్చితంగా ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన, ప్రజలకు, అందుతుందని, అలాగే స్వచ్ఛమైన నిజాయితీగా గల పరిపాలన అందే విధంగా మేము ప్రజలకు అండగా ఉంటాం అని, తెలిపారు...అలాగే అధినేత గెలుపు పురస్కరించుకొని, పాడేరు జనసేన పార్టీ కార్యాలయం లో కూల్ డ్రింక్ కేక్ కట్టింగ్, చెయ్యడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య, విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి. ఉల్లి సీతారాం, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీకృష్ణ,ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సాలేబు. అశోక్,ఉపాధ్యక్షులు. సీసాలి. భూపాల్, ఉపాధ్యక్షులు. సుర్ల సమన్ బాబు, పాడేరు పట్టణ అధ్యక్షులు.మజ్జి నగేష్ కుమార్,కార్యనిర్వహణ సభ్యుడు. వంపూరు. సురేష్, మండల నాయకులు మజ్జి .సత్యనారాయణ, ప్రసాద్, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్.అనిల్ కుమార్, జి.మాడుగుల మండల అధ్యక్షులు. మాసాడి.భీమన్న, మండలసీనియర్ నాయకులు, మసాడి. సింహాచలం, కార్యనిర్వ హణ సభ్యులు. తాంగుల.రమేష్, సీనియర్ నాయకులు టీవీ వెంకట రమణ, రాజారావు, మండల యూత్ అధ్యక్షులు మస్తాన్, సంతోష్, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలకు ఆటోమేటిక్ గా నీటిని అందించే పరికరం తయారు చేసిన డైట్ విద్యార్థినులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాలలోఈ సి. ఈ బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ఉండా జయశ్రీ ఎలిశెట్టి అంజన. రొంగలి జ్ఞానేశ్వరి జెర్రిపోతులధనకుమారి. సరిన శ్యాంశ్రీ వేసవికాలంలో మొక్కలు ఎండిపోకుండా ఆటోమేటిక్ గా నీరు సరఫరా చేసే పరికరాన్ని రూపొందించారు . ఈ పరికరం తయారు చేయడానికి 500 రూపాయలు ఖర్చు చేసినట్లు విద్యార్థులు తెలిపారు.వేసవికాలంలో మొక్కలకు ఎక్కువ నీరు అవసరమైనపుడు మనతో ప్రమేయం లేకుండా మొక్కలకు కావలసిన నీరు అందిస్తుందని ప్రొజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరి రావు తెలిపారు.ఈ ప్రొజెక్ట్‌కి గైడ్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.సునీల్ వ్యవహరించారు.

కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రొజెక్ట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా శ్యామ్ ప్రసాద్. డిపార్ట్మెంట్ ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ విద్యార్థులను అభినందించారు.

ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే ప్రొజెక్ట్ చేసే బి. శేషగిరి రావు ను అభినందించారు.

# నెల్లూరులో 'నారాయణ' !

నెల్లూరు శాసనసభ స్థానం 2009 నియోజకవర్గాల పునర్విభజనలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ గా ఏర్పడ్డాయి. అయితే తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత 1983, 1994 ఎన్నికలలో మాత్రమే అక్కడ విజయం సాధించింది. 2009లో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ లలో ఒక్కసారి కూడా టీడీపీ గెలవలేదు. ఇప్పుడు 30 ఏళ్ల తర్వాత నెల్లూరు సిటీలో తెలుగుదేశం జెండా ఎగిరింది.

2009లో నెల్లూరు రూరల్ లో కాంగ్రెస్ తరపున ఆనం వివేకానందరెడ్డి విజయం సాధించాడు. 2014, 2019 ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసీపీ తరపున విజయం సాధించాడు. నెల్లూరు సిటీలో 2009లో ప్రజారాజ్యం పార్టీ నుండి ముంగమూరు శ్రీధర క్రిష్ణారెడ్డి విజయం సాధించాడు. 2014,



2019 ఎన్నికల్లో వైసీపీ తరపున అనిల్ కుమార్ యాదవ్ విజయం సాధించాడు.

1994 నుండి 2014 వరకు 30 ఏళ్లుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో టీడీపీకి గెలుపు సాధ్యం కాలేదు. 2014 తర్వాత ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రిగా పనిచేసిన నారాయణ నెల్లూరు అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చారు. 2019 ఎన్నికల్లో 1988 ఓట్ల స్వల్ప మెజారిటీతో ఓటమి పాలైన నారాయణ ఈ ఎన్నికల్లో ఏకంగా వైసీపీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మీద 72489 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు.

ఈ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన నారాయణ తన కోసం కష్టపడ్డ కార్యకర్తల కోసం ఏడాదికి రూ.10 కోట్లతో కుటుంబ క్షేమం, వద్య, వైద్యం కోసం ఖర్చు చేస్తానని ప్రకటించారు. మొత్తానికి 30 ఏళ్ల తర్వాత టీడీపీకి అనూహ్య విజయం లభించింది. ఇక నెల్లూరు రూరల్ లో గత ఎన్నికల్లో వరసగా గెలిచిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ ఎన్నికల్లో వైసీపీని వీడి టీడీపీ తరపున పోటీ చేసి వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మీద 34480 ఓట్లతో విజయం సాధించడం విశేషం.

## ఏపీ బేవరేజెస్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరెడ్డి నివాసంలో సీఐడీ సోదాలు



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నూతన మద్యం పాలసీ పేరిట దోపిడీ పర్వానికి సహకరించారన్న ఆరోపణల నేపథ్యంలో, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరెడ్డి నివాసంలో నేడు సీఐడీ సోదాలు చేపట్టింది.

వాసుదేవరెడ్డి హైదరాబాద్ లోని నానక్ రామ్ గూడలో నివాసం ఉంటున్నారు. ఈ ఉదయాన్నే వాసుదేవరెడ్డి నివాసానికి వెళ్లిన ఏపీ సీఐడీ అధికారులు వివిధ కీలక పత్రాలను తనిఖీ చేస్తున్నారు. మాజీ సీఎం జగన్ కు వాసుదేవరెడ్డి బలమైన మద్దతుదారుడు అని ప్రచారంలో ఉంది.

రాష్ట్రంలోని మద్యం డిస్టిలరీలు అనధికార మార్గాల్లో వైసీపీ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడంలో వాసుదేవరెడ్డిదే కీలక పాత్ర అని, తద్వారా మద్యం రూపంలో వైసీపీకి భారీ ఆదాయం లభించిందన్న ఆరోపణలు ఉన్నాయి.

## ట్రైనీ డీఎస్పీ భవ్యరెడ్డిని అభినందించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 2022 లో ఏపీపీఎస్ పరీక్షలో ఉత్తీర్ణులై డీఎస్పీ గా భవ్య రెడ్డి ఎంపికై పిటిసి అనంతపూర్ లో శిక్షణ పొంది, ఫీల్డ్ లో శిక్షణ పొందేందుకు అనకాపల్లి జిల్లాకు కేటాయించబడ్డారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, ఎలమంచిలి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ నుండి ఎస్.హెచ్.ఓ, సీఐ మరియు అనకాపల్లి డి.ఎస్.పి చేసే విధులలో శిక్షణ పొంది, విధినిర్వహణలోఎన్ఫోర్స్మెంట్ కేసులు, అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బందోబస్తు విధులు అంకితభావం, నిబద్ధతతో సమర్ధవంతంగా ఏ విధంగా నిర్వహించాలో శిక్షణ పొందారు. అనకాపల్లి, పరవాడ సబ్ డివిజన్ అధికారుల మార్గనిర్దేశంలో జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీలు సూచనలు సలహాలతో కేసుల దర్యాప్తులో ప్రావీణ్యం సాధించారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ లో శిక్షణ పూర్తి చేసుకొని గ్రే హౌండ్స్ లో శిక్షణ పొందేందుకు వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ కే.వి.మురళీకృష్ణ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఇతర అధికారులు ట్రైనీ డీఎస్పీ ని అభినందించారు.

## మీ సేవలు నిరుపమానం

### గన్‌మన్లను కొనియాడిన వాసుపల్లి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తనను 24గంటలూ కంటికి రెప్పలా చూసుకున్న గన్‌మన్ల సేవలు నిరూపమానమని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు. శుక్రవారం 104ఏరియాలోని తన కార్యాలయంలో గన్‌మన్లు ఎ.అప్పలనాయుడు, జి.బులినాయుడుల్ని వాసుపల్లి ఘనంగా సత్కరించారు. మిఠాయిలు తినిపించారు. వారు కూడా వాసుపల్లి భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ ను వీడి వెళ్ళిపోవడం పట్ల కన్నీటి పర్యంతమయ్యారు.

## పరీక్షల విభాగాన్ని పరిశీలించిన రిజిస్ట్రార్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం పరీక్షల విభాగాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. పరీక్షల విభాగంలోని పలు విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించి, సర్టిఫికేట్ల జారీ, సిబ్బంది విధులను నిర్వహిస్తున్న విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా అభివృద్ధిచేసిన టాయిలెట్స్ బ్లాక్‌ని ప్రారంభించి, పరిశీలించారు. రిజిస్ట్రార్ వెంట డిప్యూటి రిజిస్ట్రార్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి స్వర్ణయుగం మొదలైంది.: సినీ నటుడు శివాజీ

టాలీవుడ్ నటుడు శివాజీ నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపలికి వచ్చిన ఆయనను మీడియా పలకరించింది. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ, అంతకుముందు చూసినప్పుడు స్వామి కొంచెం తేడా ఉన్నాడని, ఇప్పుడు కళకళలాడుతున్నాడని చమత్కరించారు.

ఇప్పుడంతా బాగుందని, వేస్ట్ మాటలు, వేస్ట్ ముచ్చట్లు చేయొద్దని అన్నారు. అమరావతి, పోలవరం స్వామి వారి లక్ష్యాలు అని, స్వామి దగ్గర మాట ఇచ్చిన వారికి ఎలాంటి పాఠాలు నేర్పారో అందరూ చూశారని శివాజీ పేర్కొన్నారు.

చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, బీజేపీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బాగుంటుందని, అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని, అందులో అనుమానమే అక్కర్లేదని అన్నారు. ఎవరూ తిట్టుకోనవసరం లేదని హితవు పలికారు.

"ఇప్పటికైనా అర్థం చేసుకోండి... మీరు ఆ రోజు తిట్టినా, కొట్టినా కర్మ అనుసరించి ఇవాళ మిమ్మల్నే తిడుతున్నారు... ఇవన్నీ అవసరమా... ఏదో భుజాన వేసుకుని, నెత్తిన వేసుకుని ప్రజలను ఇబ్బందిపెట్టడం సరికాదు... అందరూ బాగుండాలి... ఏపీకి స్వర్ణయుగం మొదలైంది... స్వామి నిర్ణయం ఇది... స్వామి వద్ద డ్రామాలు దొబ్బితే ఎవరికైనా ఇదే శిక్ష" అని శివాజీ వ్యాఖ్యానించారు.

# కొబ్బరి బోండంతో అధిక ప్రయోజనాలు



కొబ్బరి నీరు ప్రకృతి మనకు ఇచ్చిన అద్భుతమైన పానీయం. ఇది వేడిని ఎదుర్కోవటానికి ఉత్తమమైన పానీయాలలో ఒకటి మరియు శరీరంలో శక్తిని త్వరగా భర్తీ చేయడానికి సహాయపడుతుంది. ఇది సహజమైన ఎంజైమ్‌లు మరియు పొటాషియం వంటి ఖనిజాలను కలిగి ఉన్నందున ప్రతి ఒక్కరూ తాగగల సూపర్ డ్రింక్. రోజులో ఏ సమయంలోనైనా స్వచ్ఛమైన కొబ్బరి నీళ్లు తాగడం మంచిదే అయినప్పటికీ, సమయానికి తాగడం వలన మీరు పొందే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి.

మీరు పగలు మరియు రాత్రి రెండింటినీ త్రాగవచ్చు, కానీ కొన్ని సమయాల్లో కొబ్బరి నీళ్లు తాగడం వలన మీ ఆరోగ్యంలో గణనీయమైన మార్పు వస్తుంది. కొబ్బరి నీళ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మరియు కొబ్బరి నీళ్లు ఏ సమయంలో తాగాలి అనే దాని గురించి తెలుసుకోవడానికి వ్యాసం చదవండి.

**బరువు తగ్గడానికి సహాయపడుతుంది:** బరువు తగ్గాలనుకునే ప్రతి ఒక్కరూ కొబ్బరి నీళ్లు తాగవచ్చు. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది జీర్ణక్రియ మరియు కొవ్వు జీవక్రియను పెంచే బయో-యాక్టివ్ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. రోజుకు కనీసం 3-4 సార్లు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గవచ్చు.

**శక్తి పానీయం:** కొబ్బరి నీరు స్పోర్ట్స్ డ్రింక్స్‌కు సహజ ప్రత్యామ్నాయం. వ్యాయామం చేసే సమయంలో మరియు తర్వాత ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను పునరుద్ధరించడానికి ఇది అద్భుతమైన పానీయం. మీరు తాజాగా ఉండటానికి ఏదైనా కార్యాచరణకు ముందు మరియు తరువాత కొబ్బరి నీరు త్రాగవచ్చు. పొటాషియం అధికంగా ఉండే కొబ్బరి నీరు ఏ స్పోర్ట్స్ డ్రింక్ కంటే మంచిది.

**జీర్ణక్రియను సులభతరం చేస్తుంది:** బయోయాక్టివ్ కాంపౌండ్స్ మరియు అధిక ఫైబర్ సాంద్రత కారణంగా, కొబ్బరి నీరు మీ జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు ఆమ్లత్వం ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మీకు ఆమ్లత్వం లేదా మీ కడుపు నిండినట్లయితే, ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల మీకు మంచి అనుభూతి కలుగుతుంది.

**హైడ్రేషన్ పెంచుతుంది:** కొబ్బరి నీరు శరీరానికి అవసరమైన నీటిని నిలుపుకోవడంలో సహాయపడుతుంది. ఈ రిఫ్రెష్ పానీయం కూడా కొద్ది మొత్తంలో తీపిని కలిగి ఉంటుంది. దీని ఎలక్ట్రోలైట్ నిర్మాణం శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి కూడా సహాయపడుతుంది.

**రక్తపోటును తగ్గించడం:** కొబ్బరి నీటిలో విటమిన్ సి, మెగ్నీషియం మరియు పొటాషియం ఉండటం వలన, ఇది రక్తపోటును తగ్గించడంలో అద్భుతమైన పానీయం. ప్రతిరోజూ ఒక గ్లాసు కొబ్బరి నీరు తాగడం వల్ల రక్తపోటును తగ్గించవచ్చు.

**ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి:** ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల మీ ఆరోగ్యం అనేక విధాలుగా మెరుగుపడుతుంది. కొబ్బరి నీటిలో లారిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి, మీ జీవక్రియను ప్రారంభించడానికి మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు డీహైడ్రేషన్ మరియు మలబద్ధకాన్ని ఎదుర్కోవడానికి కొబ్బరి నీళ్లు తాగాలని ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇది ఉదయం అనారోగ్యం మరియు గుండెల్లో మంట వంటి సాధారణ గర్భధారణ లక్షణాలను నివారించడానికి కూడా సహాయపడుతుంది.

**వ్యాయామానికి ముందు లేదా తర్వాత:** కొబ్బరి నీళ్లు ఒక గొప్ప సహజమైన స్పోర్ట్స్ డ్రింక్, ఇది వ్యాయామం చేసేటప్పుడు మీ శరీరాన్ని చల్లగా మరియు శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. వ్యాయామం తరువాత, కొబ్బరి నీరు శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్‌లను తిరిగి నింపడానికి సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అలసటతో పోరాడి శక్తిని పెంచుతుంది.

**భోజనానికి ముందు :** ఒక గ్లాసు కొబ్బరి నీరు తాగడం వల్ల అతిగా తినడం నివారించబడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ వేగవంతమవుతుంది మరియు భోజనం తర్వాత మంటను నివారిస్తుంది. కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడంలో, మీ రక్తపోటును నియంత్రించడంలో మరియు జీర్ణక్రియ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**పడుకొనేముందు:** కొబ్బరి నీటి తీపి ఆందోళనను తగ్గించడంలో మరియు గుండె వేగాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని ఎదుర్కోవడానికి మరియు మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి పడుకునే ముందు కొంచెం కొబ్బరి నీళ్లు తాగండి. అదనంగా, నిద్రవేళలో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల టాక్సిన్స్ బయటకు వెళ్లి మీ మూత్ర నాళాన్ని శుభ్రపరుస్తుంది. తద్వారా మీరు ఇన్ఫెక్షన్లు మరియు కిడ్నీ సంబంధిత సమస్యలను నివారించవచ్చు.

**మీకు అలసట అనిపించినప్పుడు:** హ్యాంగోవర్ నివారించడానికి ఒక గ్లాసు కొబ్బరి నీరు ఉత్తమ ఇంటి నివారణ. మద్యపానం ఉన్నవారికి డీహైడ్రేషన్ ఒక ప్రధాన సమస్య. ఇది తలనొప్పి మరియు వంటి వాటికి దారితీస్తుంది. కొబ్బరి నీరు దీనికి వ్యతిరేకంగా పోరాడటానికి సహాయపడుతుంది మరియు కోల్పోయిన ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరిస్తుంది. కొబ్బరి నీటిలో పొటాషియం, మాంగనీస్, విటమిన్ సి, కాల్షియం మరియు డైటరీ ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు కూడా ఉన్నాయి.

# త్రిఫల టీతో రోగనిరోధక శక్తి



కరోనా వైరస్ ప్రపంచాన్ని ఆక్రమించినప్పుడు, బలమైన రోగనిరోధక వ్యవస్థకు ప్రాముఖ్యతను ప్రజలు గ్రహించారు. బలమైన రోగనిరోధక వ్యవస్థ మిమ్మల్ని వ్యాధికారక బాక్టీరియా మరియు వైరస్ల నుండి కాపాడుతుంది మరియు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. మీరు తినే ఆహారం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఒక మార్గం. కొన్ని మూలికా టీలు మీ రోగనిరోధక శక్తిని కాపాడుకోవడానికి సహాయపడతాయి. వాటిలో ఒకటి ఫ్రూట్ టీ.

భారతీయ ఆయుర్వేద ఔషధాలలో త్రిఫల చాలా ముఖ్యమైనది. ఈ మూలికను వెయ్యి సంవత్సరాలుగా ఆయుర్వేదంలో వివిధ చికిత్సల కోసం ఉపయోగిస్తున్నారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. కడుపు సమస్యల నుండి దంత సమస్యల వరకు అనేక రుగ్మతలకు చికిత్స చేయడానికి దీనిని పొడి లేదా సప్లిమెంట్‌గా తీసుకోవచ్చు. ఇది మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు మీ జీవితాన్ని పొడిగిస్తుంది.

**త్రిఫల అంటే ఏమిటి?** త్రిఫలాలు గూస్బెర్రీ, టానిక్ మరియు అవాలు. ఆయుర్వేదంలోని చాలా ఔషధాలలో ఇవి ప్రధాన పదార్థాలు. త్రిఫలలో అనేక ఔషధ గుణాలు ఉన్నందున పాలీహెర్బల్ ఔషధంగా పరిగణించబడుతుంది. గూస్‌బెర్రీలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, అమైనో ఆమ్లాలు, ఫినాల్స్, టానిన్లు, ఫైలోమెలిక్ యాసిడ్, రూటిన్, కర్కుమినాయిడ్స్ మరియు ఎంబీకోల్ పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి, ప్యాంక్రియాస్ ఆరోగ్యాన్ని నియంత్రించడానికి, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడానికి మరియు ఎముకలను దృఢంగా ఉంచడానికి సహాయపడుతుంది. తనికా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది మరియు కండరాలు మరియు ఎముకలను ఆరోగ్యంగా మరియు బలంగా ఉంచుతుంది. ఇందులో టానిన్, ఎల్లాజిక్ యాసిడ్, గల్లిక్ యాసిడ్, లిగ్నిన్ మరియు ఫ్లేవనాయిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఆవపిండిలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి.

**బరువు తగ్గటానికి:** త్రిఫల ఒక శక్తివంతమైన డిటాక్సిఫైయర్. ఇది కడుపు, చిన్న ప్రేగు మరియు పెద్ద ప్రేగుల నుండి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. ఈ మిశ్రమం పెద్దప్రేగు టోనర్‌గా పనిచేస్తుంది మరియు పెద్ద ప్రేగు యొక్క కణజాలాలను బలోపేతం చేయడానికి మరియు టోన్ చేయడానికి సహాయపడుతుంది. ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది మరియు మలబద్ధకం మరియు బరువు నియంత్రణతో పోరాడటానికి సహాయపడుతుంది.

**క్యాన్సర్‌తో పోరాడుతుంది:** ల్యాబ్ అధ్యయనంలో, ఈ ఆయుర్వేదిక్ మిశ్రమం క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో ప్రభావవంతమైనదిగా చూపబడింది. ఎలుకలపై అధ్యయనాలు లింఫోమా మరియు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ పెరుగుదలను నిరోధిస్తాయని తేలింది. త్రిఫలలో గల్లిక్ యాసిడ్ మరియు పాలీఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడతాయని భావిస్తున్నారు.

**శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది:** త్రిఫలలో అనేక యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇందులో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్, టానిన్స్ మరియు సపోనిన్స్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడంలో మరియు దీర్ఘకాలిక వ్యాధుల నుండి మిమ్మల్ని కాపాడతాయి. త్రిఫల క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్, మధుమేహం, గౌట్ మరియు అకాల వృద్ధాప్యం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.

**ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గిస్తుంది:** త్రిఫల తినడం మీ మానసిక ఆరోగ్యానికి కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఒత్తిడి నుండి కాపాడుతుందని మరియు మీ శరీరం దానిని తట్టుకోవడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. త్రిఫల ఒత్తిడి వల్ల కలిగే కొన్ని ప్రవర్తనా సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**కడుపు సమస్యలకు పరిష్కారం:** కడుపు సమస్యలకు చికిత్స చేయడానికి త్రిఫల చాలాకాలంగా ఉపయోగించబడింది. ఇది మలబద్ధకం, కడుపు నొప్పి మరియు గ్యాస్ లక్షణాల నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరం కొలెసిస్టోకినిన్‌ను స్రవించడంలో సహాయపడుతుంది మరియు అతిగా తినడం నిరోధిస్తుంది.

**మెరుగైన చర్మం:** తినడంతో పాటు, కొంతమంది తమ చర్మంపై త్రిఫలాలను అప్లై చేస్తారు. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కొన్ని చర్మ సమస్యలను పరిష్కరించడంలో మరియు చర్మ కణాలను రక్షించడంలో సహాయపడతాయని నమ్ముతారు. ఒక అధ్యయనం ప్రకారం త్రిఫల పేస్ట్‌ని చర్మానికి పూయడం వల్ల చర్మ ప్రోటీన్‌ను పునర్నిర్మించడంలో, చర్మంలో తేమను నిలుపుకోవడంలో, కొల్లాజెన్ ఏర్పడటంలో మరియు గాయాలను వేగంగా నయం చేయడంలో సహాయపడవచ్చు.

**త్రిఫల టీ ఎలా తయారు చేయాలి:** ఒక కప్పు వేడి నీటిని తీసుకొని అందులో ఒక టీస్పూన్ త్రిఫల పొడి కలపండి. రెండు నిమిషాలు ఉడకనివ్వండి. ఆ తరువాత, అవసరమైన ఉష్ణోగ్రత వద్ద త్రాగాలి. ఖాళీ కడుపుతో త్రిఫల టీ తాగడం మంచిది. మీరు రాత్రి పడుకునే ముందు 30 నిమిషాల ముందు తీసుకోవచ్చు.

# సాధారణ నోటి సమస్యలు



మన నోరు మంచి మరియు చెడు సూక్ష్మక్రిములు వృద్ధి చెందే ప్రదేశం. ఈ సూక్ష్మక్రిములు మీ దంతాలపై ఎప్పుడైనా దాడి చేయవచ్చు. అయితే మనందరం దంతాలను శుభ్రంగా బ్రష్ చేయడం వల్ల వీటి నుంచి బయటపడవచ్చని అనుకుంటున్నాము. కానీ అది అలా కాదు.

మీ నోటి ఆరోగ్యానికి హాని కలిగించే అనేక అంశాలు ఉన్నాయి. మన శారీరక ఆరోగ్యానికి దంతాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి వాటిని నిర్వహించడానికి కొన్ని ఆరోగ్య చర్యలు పాటించడం అవసరం. అదే సమయంలో నోటికి సంబంధించిన కొన్ని ప్రభావాల గురించి మనం తెలుసుకోవాలి.

మన మొత్తం ఆరోగ్యానికి నోటి పరిశుభ్రత అవసరం. అందువల్ల హానిని నివారించడానికి మనం వీలైనంత వరకు కొన్ని షరతులకు కట్టుబడి ఉండటం చాలా ముఖ్యం. నోటిలో సాధారణంగా సంభవించే కొన్ని ప్రభావాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**నోటి పుండు:** ఇది సాధారణ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్. నోరు మరియు దాని చుట్టూ చిన్న బొబ్బలు కనిపిస్తాయి. ఈ బొబ్బలు కనిపించిన 7-10 రోజులలో స్వయంచాలకంగా పడిపోవచ్చు. ఈ రకమైన అల్సర్‌లు చాలా ఎక్కువ ప్రమాదాలను కలిగి లేనప్పటికీ, కొన్ని మందులు లేదా రుగ్మతల కారణంగా రోగనిరోధక శక్తి బలహీనపడిన వ్యక్తులకు అవి కొన్నిసార్లు ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఇది కొన్ని సందర్భాల్లో తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. ఉదాహరణకు, ఈ ఇన్ఫెక్షన్ కళ్ళకు వ్యాపించినప్పుడు, అది దృష్టిని ప్రభావితం చేయవచ్చు.

**దంత క్షయం:** దంత క్షయం అనేది నోటిలో నివసించే సూక్ష్మక్రిములతో దంతాలు దెబ్బతినే పరిస్థితి. ఇవి మీరు తీసుకునే కార్బోహైడ్రేట్లను యాసిడ్‌గా మారుస్తాయి. ఈ సూక్ష్మక్రిములు మరియు ఆమ్లాలు దంతాలలో ఏర్పడతాయి మరియు కావిటీస్ ఏర్పడతాయి.

**చిగుళ్ల సమస్యలు:** పీరియాడోంటిటిస్ అనేది చిగుళ్ల వాపు. ఇది ఒక సాధారణ సమస్య. ఇది దంతాల ఉపరితలంపై పేరుకుపోయిన జెర్మ్స్ వల్ల కలిగే దంతాల వాపును సూచిస్తుంది. కొంతకాలం తర్వాత దంతాల నష్టం జరగవచ్చు మరియు ఇది ఎముకలు మరియు చిగుళ్ళపై ప్రభావం చూపుతుంది. కాలక్రమేణా ఇది గుండెపోటు, ఆర్థ్రైటిస్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

**ఎండిన నోరు:** పొడి నోరు తీవ్రమైన సమస్య కాదు. కానీ ఇది ఇతర వైద్యపరమైన బలహీనతలకు సంకేతం కావచ్చు. లాలాజల గ్రంథులు తగినంత లాలాజలాన్ని స్రవించలేనప్పుడు ఈ నష్టం జరుగుతుంది. లాలాజలం ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది మరియు దంత క్షయం మరియు చిగుళ్ల సంబంధిత సమస్యల నుండి నోటిని కాపాడుతుంది. నోరు పొడిబారడానికి ప్రధాన కారణం డీహైడ్రేషన్. ఇది డయాబెటిస్ సంకేతం కూడా కావచ్చు.

**చెడు శ్వాస:** దంతాలలో పాటించే పరిశుభ్రత అలవాట్ల వల్ల నోటి దుర్వాసన వస్తుంది. ఈ దుర్బలత్వం కొన్ని వైద్య పరిస్థితులు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు ఆహారాల వల్ల తీవ్రతరం కావచ్చు. అనారోగ్యకరమైన నోటి పరిశుభ్రత దంతాల మధ్య మరియు చిగుళ్ల చుట్టూ సూక్ష్మక్రిములు పెరగడానికి కారణమవుతుంది. ఇది నోటి దుర్వాసనకు కారణమవుతుంది. చిగుళ్ల సంబంధిత సమస్యల వల్ల కూడా నిరంతర దుర్వాసన వస్తుంది.

**నోటి సమస్యలను నివారించడం ఎలా?** మీ నోరు మరియు దంతాలను ఇన్ఫెక్షన్ నుండి కాపాడటానికి, మంచి నోటి పరిశుభ్రతను పాటించండి. అందువల్ల మీ దంతాలు మరియు చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. రోజుకు రెండుసార్లు పళ్ళు తోముకోవడం అలవాటు చేసుకోండి. నోటి పరిశుభ్రతను కాపాడటానికి ఆసుపత్రికి వెళ్లి మీ దంతాలను తనిఖీ చేసుకోండి. ఆరోగ్యకరమైన ఆహారాలు తినండి. చక్కెర మరియు ఆమ్ల పానీయాలు మానుకోండి. దంతాలపై డ్రైవ్ చేసే కార్బోహైడ్రేట్లు మరియు ఆహారాలను నివారించండి. ప్రతిరోజూ మౌత్ వాష్ ఉపయోగించండి మరియు మీ నాలుకను శుభ్రం చేసుకోండి. దూమపానం వదిలేయండి. పుష్కలంగా నీరు త్రాగండి.

## కొలెస్ట్రాల్ తగ్గాలా...? ఐతే ఇడ్లీలు తినాల్సిందే



ఇడ్లీల్లో కొలెస్ట్రాల్ వుండదు. క్యాలరీలు కూడా తక్కువే వుంటాయి. ఒక ఇడ్లీలో 40 నుండి 60 క్యాలరీలు మాత్రమే వుంటాయి. ఇడ్లీలు తెల్లగా రావాలని పొట్టు తీసిని మినపప్పు, తెల్లటి బియ్యంపు రవ్వ వాడకూడదు. దీనివల్ల ఆ ధాన్యాల్లోని పోషకాల్ని కొంతమేర నష్టపోతాం. మినపప్పులో ప్రోటీన్లు, బియ్యం రవ్వలోని పిండిపదార్థాలు శక్తినిస్తాయి. రవ్వకు బదు లుగా బ్రౌన్ రైస్ వాడితే పీచు పదార్థంలు, యాంటీ ఆక్సి డెంట్స్, కొన్ని బి విటమిన్లనూ పొందవచ్చు. పిండి పదార్థాల వల్ల ఇడ్లీలు తేలికగా జీర్ణం అవుతాయి. ఇడ్లీతో పాటు సాం బారు, పప్పు, గుడ్లు, బాదం, అక్రోట్ పప్పులు, మొలకెత్తిన గింజలు తీసుకుంటే త్వరగా ఆకలి వేయదు. ఇటీవలి కాలంలో ధాన్యాలతో ఇడ్లీలు చేస్తున్నారు. ఇవి పోషకాల్లో మెరుగైనవి. చిరుధాన్యాల్ని బియ్యానికి ప్రత్యామ్నాయంగా వాడితే ప్రోటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు లభిస్తాయి.

# రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..



రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..

ఖర్జూరాలు తింటే ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి తినడానికి ఎంత రుచిగా ఉంటాయో ఇందులో గుణాలు ఆరోగ్యానికి అంతే మేలు చేస్తాయి. కాబట్టి, రోజూ వీటిని మీ డైట్‌లో యాడ్ చేసుకోవడం మంచిది. కాబట్టి రోజూ ఓ ఖర్జూరం తింటే కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

**ఖర్జూరాల్లోని పోషకాలు..** ఖర్జూరాల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి 6, కెలు పుష్కలంగా ఉంటాయి.

**శక్తి పెరగడం..** ఖర్జూరంలోని పోషకాలు శక్తిని పెంచుతాయి. ఇందులోని గ్లూకోజ్ శరీరానికి మేలు చేస్తుంది. అందుకే, ఉపవాసం ఉన్నవారు ఈ డేట్స్‌ని తింటారు.

**జీర్ణక్రియ..** ఖర్జూరాల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేసి ప్రేగు కదలికల్ని సులభతరం చేస్తుంది. ఖర్జూరాలని తింటే మలబద్ధకం దూరమవుతుంది.

**గుండె ఆరోగ్యం..** ఖర్జూరాలని రెగ్యులర్‌గా తింటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. వీటిలో కేలరీలు తక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, వీటిని తింటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**బ్లడ్ షుగర్ లెవల్స్..** ఖర్జూరాలు రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. ఇది సహజమైన తీపిని కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెంచుతాయి.

**బరువు తగ్గడం..** ఇందులోని పీచు, ఇతర పోషకాలు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది మొత్తం కేలరీలను తగ్గించి బరువు కంట్రోల్ చేయడంలో సాయపడుతుంది.

**బ్రెయిన్ పనితీరు, ఎముకల ఆరోగ్యానికి..** ఖర్జూరాల్లో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్రెయిన్ పనితీరుకి హెల్ప్ చేస్తాయి. ఖర్జూరాల్లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలకి ఇవన్నీ చాలా అవసరం. కాబట్టి, వీటిని రోజూ తినడం మంచిది.

# 'జగన్‌ను ఇప్పుడైనా కలవనివ్వండి'



**తాడేపల్లి:** గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద అమరావతి రైతులు, మహిళలు గాంధీగిరీ చేశారు. పూలబొకేలు, పండ్లు, స్వీట్లతో వెళ్లిన వారిని... పోలీసులు అడ్డుకున్నారు. 'ముఖ్యమంత్రిగా ఉండగా ఒక్కసారి కూడా కలిసేందుకు అవకాశం ఇవ్వలేదు. ఉన్నంతకాలం మా గ్రామాల మీదుగా సచివాలయానికి వెళుతూ పరదాలు కట్టుకుని వెళ్లారు. ఆ సమయంలో ఆయన్ను కలుద్దామన్నా పోలీసులు నెట్టేసేవారు. ఇప్పుడైనా ఆయన్ను కలిసి అభినందించేందుకు అవకాశం ఇవ్వండి' అని రైతులు పోలీసులను అభ్యర్థించారు. ఏంటి హేళన చేయడానికి వచ్చారా అని పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్‌ను కలిసేందుకు అవకాశం ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. దీనికి రైతులు బదులిస్తూ.. '29 గ్రామాల రైతులు, మహిళలు ఏమీ చేయలేరని ఐదేళ్లపాటు ఆయన వెటకారం చేయలేదా? మేం సాధించినది ఏంటో చెప్పడానికే ఇక్కడకు వచ్చాం. ఆయన ఇప్పుడు సీఎం కాదు.. ఎమ్మెల్యేనే కదా, అయినా మేం కలవడానికి మీకెందుకు అభ్యంతరం?' అని ప్రశ్నించారు. ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని సీఐ సూచిస్తూనే.. మహిళా పోలీసులతో నెట్టించేందుకు ప్రయత్నించారు. చేసేది లేక తీసుకువెళ్లిన పండ్లు, మిఠాయిలు అక్కడ ఉన్నవారందరికీ పంపిణీ చేశారు. రెండురోజుల్లో జగన్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇప్పిస్తామని పోలీసులు తెలపడంతో అక్కడ నుంచి వెనుదిరిగారు.

# మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి తాత్కాలిక ఊరట!



ఎన్నికల సందర్భంగా అరాచకాలు సృష్టించిన కేసుల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి తాత్కాలిక ఊరట లభించింది. ఆయనపై నమోదైన నాలుగు కేసుల్లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈ నెల 13 వరకూ పొడిగించింది. గురువారం బెయిల్ పిటిషన్లపై వెకేషన్ బెంచ్ ప్రాథమిక విచారణ జరిపింది. అప్పటికే రాత్రి 10 దాటడం, పూర్తిస్థాయి వాదనలు వినేందుకు సమయం లేకపోవడంతో ఇరు పక్షాల న్యాయవాదుల సమ్మతితో కోర్టు విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ న్యాపతి విజయ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల రోజు మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎంను బద్దలు కొట్టిన వ్యవహారంతో పాటు మరో రెండు హత్యాయత్నం కేసులు పిన్నెల్లిపై నమోదైన విషయం తెలిసిందే.

విచారణ సందర్భంగా పిన్నెల్లి తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి ప్రాథమిక వాదనలు వినిపించారు. బెయిల్ పిటిషన్లపై గురువారమే విచారణ జరిపి వాటిని పరిష్కరించాలని సుప్రీం కోర్టు చెప్పలేదన్నారు. పూర్తిస్థాయి వాదనలు వినిపించేందుకు సమయం లేనందున మరో రోజుకు వాయిదా కోరారు. మధ్యంతర ఉత్తర్వులను పొడిగించకపోతే అర్ధరాత్రి అరెస్టు చేయడానికి పిటిషనర్ ఇంటిచుట్టూ పోలీసులను మోహరించారన్నారు.

టీడీపీ ఏజెంటు నంబూరి శేషగిరిరావు తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ ఎన్నికల సందర్భంగా పిన్నెల్లి అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆయనపై నమోదైనవి తీవ్రమైన కేసులని చెప్పారు. ఈ కేసుల్లో అరెస్టు నుంచి ఉపశమనం కల్పించేందుకు అర్హత లేదన్నారు.

ఈ ఘటనలో గాయపడిన కారంపూడి సీఐ నారాయణ స్వామి తరపు న్యాయవాది అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. సీఐపై అత్యంత దారుణంగా దాడి చేశారని అన్నారు. పోలీసుల తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ పిన్నెల్లిపై నమోదైన కేసుల్లో రెండింటిలో ఏడేళ్లకు పైబడి శిక్ష విధించేందుకు వీలుందన్నారు. మరోవైపు, పిన్నెల్లి అరెస్టుపై రాత్రి వరకూ ఉత్కంఠ కొనసాగింది. బెయిల్ పొడిగిస్తూ రాత్రి హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాక పరిస్థితి సద్దుమణిగింది.

# దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణకి అభినందనల వెల్లువ!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన చెన్నుబోయిన వంశీకృష్ణ యాదవ్ ను విశాఖ తూర్పు నియోజకవర్గ జనసేన యువనాయకుడు గరికిన వెంకట్ నేతృత్వంలో జనసేన కార్యకర్తలు వెళ్లి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ జనసేన నాయకులు చిన్నసింగ్, రామారావు, ఉమ్మి కిరణ్, సిరా వినయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార భరోసా చెల్లింపులో ఇన్ని అడ్డంకులా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మత్స్యకారుల వేట నిషేధ సమయంలో చెల్లించే మత్స్యకారుల భరోసా చెల్లింపులో గతంలో ఉండే వైసిపీ ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించి మానసిక క్షోభకు గురిచేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మత్స్యకారుల భరోసాకు సంబంధించిన విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వ జిఓ ప్రకారం ప్రతీ ఏడాది ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు రెండు మాసాలు సముద్రంలో మత్స్యకారుల వేట నిషేధ సమయంగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెల్లరు కాబట్టి ప్రభుత్వం ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి 10 వేల రూపాయలు భృతి చెల్లిస్తుందని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో ఉపయోగించవలసిన ఆయిల్ సబ్సిడీ కార్డును ఉపయోగించలేదనే కారణంతో జిల్లాలో ఉన్న 2061 మంది మత్స్యకారులకు మత్స్యకారుల భరోసా నిలిపివేశారని అన్నారు. ఇది అధికారుల తప్పిదం కాదా..? అని ప్రశ్నించారు. డీజిల్ ధరలు అధికంగా పెరగడం, ప్రభుత్వ సబ్సిడీ 9 రూపాయలు అని చెబుతున్నప్పటికి 7-50పైసలు మాత్రమే ఇవ్వడంలాంటి కారణాలతో మత్స్యకారులు తక్కువ ధరకు వచ్చే డీజిల్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకారులకు భరోసా ఇవ్వడం జరుగుతుందని కానీ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ఏ ముఖ్యమంత్రి అవలంభించని ద్వంద్వ వైఖరి వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిందని అన్నారు. ఎందుకు మత్స్యకారులంటే అంత అలుసని గంటా నూకరాజు ప్రశ్నించారు. టార్గెట్ సబ్సిడీ డీజిల్ కార్డు వాడలేదనే కారణంతో మత్స్యకారుల కళాశీలకు రావలసిన భరోసాను ఆపడం సరికాదని దీనిపై మత్స్యశాఖ కమీషనర్, జాయింట్ డైరెక్టర్ పునరాలోచన చేయాలని కోరారు. అదేవిదంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేయబోయే ప్రజా సంక్షేమ కూటమి ప్రభుత్వం అధికారులకు తక్షణం ఆదేశాలు ఇచ్చి మత్స్యకారులను ఆదుకోవాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

# ప్రజలలో ఉన్న వ్యతిరేకతే ఈ మార్పు.. ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ప్రజలలోను వ్యతిరేకత ఓటు ద్వారా మార్పు చూపించారని.. ప్రజలు మార్పు కోరుకున్నారని అందుకనే ఇంతటి ఘన విజయాన్ని అందించారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజువాక నియోజకవర్గం 76వ వార్డు భర్మా కాలనీలో వార్డు కార్పొరేటర్ గందం శ్రీనివాసరావు ఆధ్వర్యం లో అమ్మవారు మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారుకి పసుపు కుంకమలు సమర్పించి, 101 కొబ్బరికాయలు అమ్మవారి సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గదం శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు ఎంఎల్ఏ గా విజయం సాధించి, తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పిస్తామని మొక్కుకున్నామని, ఆ మొక్కు ను చెల్లించుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక ప్రజలు అఖండ విజయాన్ని అందించారని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని, ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను దఫాల వారీగా నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాసెట్టి అప్పారావు, తాటికొండ సుదర్శన్, కాతా బాలకృష్ణ, వెల్లంకి శివరాం ప్రసాద్, వి య్యప్ప వెంకన్న, రౌతు గోవింద్, ములకల పల్లి ఈశ్వర రావు, కూన వెంకట రావు, రాజా, సత్యారావు, శివ టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భర్త తరఫున లంచం తీసుకుంటే భార్యకూ శిక్ష

## కింది కోర్టు తీర్పుకు మద్రాసు హైకోర్టు ఆమోదం



**మదురై :** ప్రభుత్వ ఉద్యోగి తీసుకునే లంచంలో భార్యకు భాగస్వామ్యం ఉంటే ఆమె కూడా శిక్షకు అర్హురాలేనని మద్రాసు హైకోర్టు మదురై బెంచ్ అభిప్రాయపడింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్న కేసులో భర్తతో పాటు భార్యకు కూడా శిక్ష వేస్తూ కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టి వేయడానికి తిరస్కరించింది. భర్త తరపున భార్య లంచం పుచ్చుకోవడం తప్పేనని, ఇందుకు ఆమెకు శిక్ష వేయాల్సి ఉంటుందని పేర్కొంది.

1992 జనవరి 1 నుంచి 1996 డిసెంబరు 31 వరకు ఆదాయానికి మించి రూ.6.77 లక్షలు అధికంగా కలిగి ఉన్నారంటూ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శక్తి వేల్పై కేసు నమోదయింది. తిరుచ్చిలోని డైరెక్టొరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (డీవీఏసీ) పోలీసులు ఆయనతో పాటు, లంచం సొమ్ము తీసుకున్నందుకు ఆయన భార్య దైవ నాయకి పైనా కేసు పెట్టారు. కేసు విచారణలో ఉండగానే శక్తివేల్ మరణించారు. విచారణ జరిపిన అవినీతి నిరోధక ప్రత్యేక కోర్టు దైవ నాయకికి ఏడాది జైలు శిక్ష, రూ.వేయి జరిమానా వి ధిస్తూ 2017లో తీర్పు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె మద్రాసు హైకోర్టులోని మదురై బెంచ్ లో అప్పీలు చేశారు.

విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ కె.కె.రామకృష్ణన్ కింది కోర్టు ఇచ్చిన కొట్టివేయడానికి నిరాకరించారు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోకుండా చూడాల్సిన బాధ్యత భార్యపై ఉంది. ఆ సొమ్ముతో వారు సంతోషపడ్డారంటే ఆ బాధను కూడా అనుభవించాల్సిందే. భర్త తరపున లంచం తీసుకుంటే ఇంటి నుంచే అవినీతి ఆరంభమవు తుంది. అవినీతిలో ఇల్లాలికి కూడా భాగస్వామ్యం ఉంటే ఇక అక్రమాలకు అంతం ఉండదు. అక్రమ సంపాదన కారణంగా దైవనాయకి జీవితం పూలపాన్పులా ఉంది. అందువల్ల ఆమె ప్రతిఫలాన్ని.. అంటే శిక్షను అనుభవించాల్సిందే" అని స్పష్టం చేశారు.

# శ్రీ క్షేత్రంలో విజయలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విజయ లక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ విజయలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# బండారుకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గండి నమో



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మాడుగుల నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన బండారు సత్యనారాయణమూర్తి ని పరవాడ బిజెపి నాయకులు గండి నమోబాబు శుక్రవారం వెన్నెల పాలెం బండారు స్వగృహం నందు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు సత్యం పాల్గొన్నారు.

# రష్యాలో ఘోర విషాదం.. నీట మునిగి నలుగురు భారత విద్యార్థుల మృతి!



రష్యాలో విషాద ఘటన చోటు చేసుకుంది. నలుగురు భారతీయ వైద్య విద్యార్థులు నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ సమీపంలో ఉన్న నదిలో వాళ్లు మునిగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఆ విద్యార్థుల మృతదేహాలను భారత్‌కు పంపించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

కాగా, మృతిచెందిన విద్యార్థులు నోవోగరోడ్ సిటీలోని స్టేట్ యూనివర్సిటీలో వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిసింది. 18 నుంచి 20 ఏళ్ల మధ్య ఉన్న ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ప్రాణాలు కోల్పోయారు. ఓ అమ్మాయి నది నీటిలో కొట్టుకుపోతున్న సమయంలో ఆమెను రక్షించేందుకు మిగితా ముగ్గురు నదిలోకి దిగారు. అయితే వాళ్లు కూడా ఆ నది నీటిలో కొట్టుకుపోయారు. వాళ్లతో ఉన్న మరో ఓ విద్యార్థి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు.

బంధువులకు మృతదేహాలను పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రాణాలతో బయటపడ్డ ఓ విద్యార్థికి చికిత్స అందిస్తున్నట్లు మాస్కోలోని ఇండియన్ ఎంబసీ పేర్కొంది. బాధిత బంధువులకు సమాచారాన్ని చేరవేసినట్లు రాయబార కార్యాలయం అధికారులు తెలియజేశారు.

# మొగలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారితో మా అనుభవాలు.. ఒకడే దత్తుడు..

"దత్తాత్రేయ స్వామి మందిరం అని బోర్డ్ మీద ఉన్నది..నేను త్రిమూర్తి స్వరూపుడు దత్తాత్రేయుడి గుడి అనుకోని ఇక్కడకు వచ్చాను..తీరా ఇక్కడికి వచ్చాక తెలిసింది..ఇది ఒక అవధూత మందిరం అని.." అని ఆ వ్యక్తి అన్నాడు..అతని వాలకం చూస్తే.. పొరపాటున ఈ ప్రదేశానికి వచ్చినట్లు బాధపడుతున్నాడేమో అని అనిపించింది..

"ఇక్కడ సిద్ధిపొందిన ఈ స్వామివారిని కూడా మేము దత్తాత్రేయుడి అంశ గా మేము భావిస్తాము. .పైగా..స్వామివారే స్వయంగా మాతో..తనను దత్తాత్రేయుడిగా సంభోధించమని తెలిపి వున్నారు..ఈ క్షేత్రాన్ని దత్త క్షేత్రంగానే పరిగణిస్తాము.." అని చెప్పాను..ఆ వచ్చినతను నా సమాధానం తో అంతగా సంతృప్తి చెందినట్లు కనబడలేదు.."ఈ రాత్రికి ఇక్కడ పడుకొని..రేపుదయం వెళ్లి పోతాను.." అన్నాడు..సరే అన్నాను..

ఆ ప్రక్కరోజు ఉదయం శ్రీ స్వామివారి సమాధికి హారతులు ఇవ్వడం అయిపోయిన తరువాత..అతను మందిరం లోకి వచ్చాడు..కొంచెం సేపు మంటపం లో ఒక ప్రక్కన నిలుచున్నాడు..అర్చకస్వాములు భక్తులందరికీ తీర్థం ఇచ్చి పంపుతున్నారు..అందరూ వెళ్లిపోయిన తరువాత ..నా దగ్గరకు వచ్చి.."లోపల ఉన్న సమాధి వద్దకు వెళ్ళడానికి అనుమతి ఇస్తారా..? " అని అడిగాడు.."మీకు ఈ స్వామివారి పై పూర్తి విశ్వాసం ఉంటే..ఆ సమాధి వద్దకు వెళ్ళండి..ఏదో పరీక్ష చేద్దామని అనుకున్న పక్షం లో అటువైపు వెళ్ళకండి.." అని చెప్పాను.."అదేమీ లేదండీ..ఒకసారి దర్శించుకొని వస్తాను.." అన్నాడు.."ముందుగా మీ కాళ్ళూ చేతులూ..శుభ్రం చేసుకొని రండి.." అన్నాను..సరే అని ప్రహరీ వెలుపల ఉన్న కుళాయిల వద్దకు వెళ్ళాడు.తన కాళ్ళూ చేతులూ శుభ్రంచేసుకొని..మందిర ద్వారం వద్దకు వచ్చి ..పెద్దగా. ."స్వామీ.దత్తాత్రేయా.." అంటూ కేక పెట్టాడు. .చూస్తున్న మేము ఉలిక్కిపడ్డాము.. అలా కేక పెట్టి..మందిరం వెలుపల వైపు చుట్టూరా ప్రదక్షిణగా పరుగెత్తసాగాడు..మూడు సార్లు ప్రదక్షిణ గా పరుగెత్తడం..మందిర ద్వారం రావడం. ."దత్తాత్రేయా..స్వామీ.." అని అరవడం..ఇలా ఐదారు సార్లు చేసి..ఆ ద్వారం వద్దే సొమ్మసిల్లి పడిపోయాడు..మా సిబ్బంది గబ గబా అతని వద్దకు వెళ్లి, ముఖం మీద నీళ్లు చల్లారు..కొద్దిసేపటికి తేరుకొని..లేచి..బైట ఉన్న అరుగు మీద కూర్చున్నాడు..మరో గంట గడిచింది..అతను బైట అరుగు మీదే కూర్చుని వున్నాడు..స్వామివారి సమాధి దర్శనానికి రాలేదు..సాయంత్రం వరకూ అక్కడే కూర్చున్నాడు..ఆరాత్రికి అక్కడే పడుకున్నాడు..

ప్రక్కరోజు ఉదయం స్నానం చేసి..మందిరం లోపలికి వచ్చాడు..అప్పటికి ప్రభాత హారతులు ఇవ్వడం అయిపోయింది..భక్తులు తీర్థం తీసుకుంటున్నారు..వాళ్ళతో పాటు వచ్చి తాను కూడా తీర్థం తీసుకున్నాడు..అక్కడే పెద్ద గిన్నె లో ఉన్న విభూతి కొద్దిగా తీసుకొని నుదుటిన పెట్టుకున్నాడు..అక్కడినుంచే స్వామివారి సమాధికి నమస్కారం చేసుకున్నాడు..మరో గంట తరువాత స్వామివారి సమాధి వద్దకు వెళ్లి నమస్కారం చేసుకొని వచ్చాడు..అప్పుడు నా దగ్గరకు వచ్చి నిలబడ్డాడు.."దర్శనం అయిందా.." అన్నాను.."నిన్న కాలేదు..నాలో ఉన్న సందేహం తీరిపోయిన తరువాత..ఈరోజు నాకు సమాధి దర్శనం చేసుకునే అవకాశం స్వామివారు కల్పించారు..అవధూత అంటే నాలో ఒక చులకన భావం ఉండేది..అది పూర్తిగా తొలిగిన తరువాతే నన్ను లోపలికి రానిచ్చారు..అంతటా దత్తుడు ఒక్కడే.." అన్నాడు..

అతను పశ్చాత్తాపం తో ఉన్నాడని అర్థం అయింది..ఇక సంభాషణ పొడిగించలేదు..అతను నమ్మిన దత్తాత్రేయుడు, మొగిలిచెర్ల లో సిద్ధిపొందిన అవధూత దత్తాత్రేయుడు వేరు వేరు కాదు అని అతనికి అవగతం అయ్యేలా చేశారు స్వామివారు..

మొగలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారి చరిత్రను ఆడియో రూపంలో ఈ క్రింద ఇచ్చిన లింక్ ద్వారా యూట్యూబ్ లో వినవచ్చు..

**(పవని నాగేంద్ర ప్రసాద్..శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం..మొగలిచెర్ల గ్రామం..వయా కందుకూరు.. లింగసముద్రం మండలం..SPSR నెల్లూరు జిల్లా..పిన్ : 523114..సెల్..94402 66380 & 99089 73699).**

## విద్యుత్ స్థంభం విరిగి పడి గాయపడ్డ చిన్నారి చైత్ర కు ఆర్థిక సాయం



సారంగాపూర్ : మే 24 న. విద్యుత్ స్థంభం విడిగి పడి గాయపడ్డ చిన్నరి చైత్ర (3) కి వైద్య చికిత్స కోసం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రూప్ సభ్యులు వరదెల్లి మహేష్,తోట నర్సయ్య,చవాన్ ప్రకాష్ లు చిన్నారి స్వగ్రామం మండలంలోని కొట్ల(బి)లోగల చిన్నారి గృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పాప యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని రూ. 20 వేలు నగదును ఆర్థిక సాయన్ని అందజేశారు గ్రూపు సభ్యులు.

ఈ సందర్భంగా చిన్నారి తల్లి దండ్రులు గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

దయగల హృదయులు చిన్నారి ఆరోగ్యం బాగయ్యేవరకు మానవత్వంతో తోచిన సాయన్ని అందించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేసిన వారిని పలువురు అభినందనలు తెలిపారు.

# మోదకొండమ్మ జాతర విజయ వంతం చేయండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈనెల 9,10, 11 తేదీలలో నిర్వహించ నున్న ఉత్తరాంధ్రా ఇలవేల్పు, గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ జాతరను విజవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అమ్మవారి ఘటాలు శతకం పట్టుకు తరలింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, విద్యుతు సదుపాయాలు, భోజన వసతి సౌకర్యాలు ఏర్పాట్లు, వైద్య సేవలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తాగునీటి సమస్య లేకుండా మంచి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచించారు. క్లోరినేషన్ చేసిన మంచినీటిని సరఫరా చేయాలని చెప్పారు. వంటగ్యాస్ సమస్య లేకుండా వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయాలని చెప్పారు. జాతర సంధ్భంగా అదనపు సిబ్బందిని నియమించి మెరుగైన పారిశుధ్యపు పనులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులకు చెప్పారు.

**భారీ వాహనాలు నిషేధం**

జాతర సమయంలో భారీ వాహనాలు ఘాట్రోడ్డులో ప్రయాణం నిషేదించామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. నాలుగైదు రోజులు భారీ వాహనాలను అనుమతించ వద్దని పోలీసు, రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి రవాణా చేయకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్టిఓ అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 750 మంది పోలీసులతో పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆలయం వద్ద, శతకం పట్టు, సినిమాహాలు సెంటర్లలో పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూమ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**వాహనాల పార్కింగ్**

ఉత్సావాలకు వచ్చే భక్తుల వాహనాలకు మూడు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు. విశాపట్నం నుండి పచ్చే వాహనాలకు స్థానిక ఎంపిడి ఓ కార్యాలం యంలో సమీపంలోను, చింతపల్లి, జి. మాడుగుల మార్గంలో వచ్చే వాహనాలకు స్థానిక సెంటాన్స్ స్కూలు సమీపంలోను, అరకు వ్యాలీ, పెదబయలు మార్గంలో వచ్చే వాహనాలకు తలారిసింగ్లోను పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసామన్నారు.ఈ సమావేశంలో ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డి. ఆర్. ఓ, పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ విశ్వామిత్ర, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. వి. ఆర్. ఎం. రాజు, డి. డి.ఐ. కొండల రావు, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ లీలా కుమార్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, పలువురు జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ అధ్యక్ష కె.రామారావు, సెక్రటరీలు టి.ప్రసాద నాయుడు, వై. శ్రీను,కె. రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంటాకు అభినందనలు తెలిపిన పీలా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా భీమిలి శాసనసభ్యుల గా అఖండ విజయం సాధించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంటాను శాలువుతో సత్కరించే శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనకాపల్లి అన్నపూర్ణ బ్యాంక్ పూర్వపు చైర్మన్ తెలుగుదేశం పార్టీ నేత కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) తదితరులు ఉన్నారు.

## మోడీ ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా అనకాపల్లిలో బిజెపి సంబరాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్డీఏ కూటమి లో మూడవసారి భారత ప్రధానిగా మోడీ ని ఎన్నుకోవడం జరిగిన సందర్భంగా అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా రామచంద్ర సినిమా హాల్ వద్దకు వెళ్లి బాణా సంచి కాల్చి ఆ ప్రదేశంలో ఉన్న భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సెలబ్రేషన్స్ లో ఓబీసీ సెక్రెటరీ కర్రి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వుడా రమేష్, పాలమర శెట్టి నాగేశ్వరావు, అనకాపల్లి మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, మారిశెట్టి భాస్కర్ రావు, రూరల్ మండలం అధ్యక్షులు కప్పిరి తాతారావు భారతీయ జనతా పార్టీ పదాధికారులు కార్యకర్తలు యువ మోర్చా జిల్లా సెక్రెటరీ కొండలరావు గణేష్ తదితరులు అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం నేత చిన్న జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కాంద్రేగుల చిన్న జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా చిన్న ను నాగ జగదీష్ తో శాలువాతో సత్కరించి శ్రీ నూకాంబిక అమ్మవారి ఫోటోను బహుకరించారు అనంతరం కేక్ కటింగ్ చేసి చిన్నాకు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చిన్నా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అంకితభావంతో పని చేశారని, ఏ పని అప్పగించినా క్షణాల్లో చేసుకొస్తారని, పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని నాగ జగదీష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు మల్ల శివన్నారాయణ మల్ల గణేష్ విల్లూరి రమణబాబు కర్రి మల్లేశ్వరరావు దొడ్డి జగదీష్ చదరం శివ అప్పారావు సాలాపు నాయుడు దాడి వేణు వీపు రాజు బుద్ధ లక్ష్మి అప్పారావు బుద్ధ విశ్వనాథం తదితరులు పాల్గొని చిన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## డి.వి.ఆర్. కార్యాలయంలో తెదేపా ఆనందోత్సాహాలు

### దాడి రత్నాకర్‌ని కలిసి అభినందనలు తెలిపిన తెదేపా శ్రేణులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా కూటమి తిరుగులేని విజయం సాధించడంతో పట్టణంలోని శుక్రవారం డి.వి.ఆర్. కార్యాలయంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ని కలిసేందుకు అనకాపల్లి, కశింకోట మండలాల నుంచి తెదేపా నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. అనకాపల్లి మండలం నుంచి తగరంపూడి, వెంకుపాలెం, సిహెచ్.ఎన్. అగ్రహారం, కుంచంగి గ్రామాల తెదేపా నాయకులు, అభిమానులు, కశింకోట మండలం నుంచి తీడ, రామన్నపాలెం, వెదురుపర్తి తదితర గ్రామాల నుంచి తెదేపా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి రత్నాకర్ ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండలం వైస్ ఎంపీపీ చిరికి సన్యాసినాయుడు, ఎం.ఎస్.నాయుడు, వెదురుపర్తి మాజీ సర్పంచి సగరపు నాయుడు, రామన్నపాలెం నుంచి కడలరావు, వరప్రసాద్, చ్కెతన్య, వేగి దొరబాబు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, గొబ్బూరు నుంచి మాజీ ఎంపీటీసీ మళ్ల సూర్యారావు, మళ్ల బాబు, అనకాపల్లి మండలం నుంచి తెదేపా నాయకులు బొడ్డపాటి చినరాజారావు, తగరంపూడికి చెందిన తెదేపా నాయకుడు పాకలపాటి సురేష్‌బాబు, నడిరపల్లి తిరుపతిరాజు, నందవరపు కుమార్, నక్కా చెల్లయ్య, తమ్మిన గుప్త, వెంకుపాలేనికి చెందిన పాల సొసైటీ అధ్యక్షులు పాలమరశెట్టి సూరిబాబు, బుద్ద శివనాయుడు, పాలమరశెట్టి అప్పలస్వామినాయుడు, ఆడారి రామకృష్ణ, శరగడం మోహనరావు, బొడ్డేడ భాస్కరరావు, దొడ్డి సూరిబాబు, బుద్ద శంకర్, మళ్ల కన్నంనాయుడు, కొయిలాడ జగదీష్, కాళ్ల జగదీష్, ఆడారి ఆనంద్‌గణేష్, మాజీ ఎంపీటీసీ రాపేటి రాము, లెక్కల నాయుడు, రాపేటి తాతారావు, శరగడం నాగేశ్వరరావు, కుంచంగి తెదేపా నాయకులు పోలిన సత్యారావు, పోలిన వెంకటరమణ, సిహెచ్.ఎన్.అగ్రహారం తెదేపా నాయకులు పీలా మహాలక్ష్మి నాయుడు, దాడి వెంకట సూరి అప్పారావు, పీలా ఆదిబాబు, శరగడం ఆది బాబు, యల్లపు రామఅప్పారావు, మద్దాల వెంకటేష్, మద్దాల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ కౌన్సిలింగ్, ధ్రువపత్రాల పరిశీలన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని రేబాక పాలిటెక్నిక్ కళాశాలలో 1,08,001 వ ర్యాంక్ నుండి ఆఖరి ర్యాంకు వరకు ధ్రువపత్రాల పరిశీలన గురువారం కొనసాగింది 132 విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి ఐ.సి.ఆర్ పత్రాలను అందజేయడం జరిగింది. 92 మంది బాలురు, 40 మంది బాలికలు హాజరు అయ్యారు.

రేపటి నుండి 10 వ తేది వరకు వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కొనసాగుతుంది. జూన్ 11 న వెబ్ ఆప్షన్స్ మార్పులు చేసుకోవచ్చు. విద్యార్థులు appolycet.nic.in పోర్టల్ లో లాగిన్ అయ్యి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చు. అవగాహన లేని వారు హెల్ప్ లైన్ సెంటర్ ఉపయోగించుకొనగలరు. వివరాలకు: సిస్టం అడ్మినిస్ట్రేటర్ 8142802794 ని సంప్రదించ వలసిందిగా ప్రిన్సిపాల్ ఐవిఎస్ఎస్ శ్రీనివాసరావు. కోరారు.

## 84 వ వార్డులో కార్పొరేటర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల అభినందన కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని84 వ వార్డు చినరాజుపేటలో కార్పొరేటర్, వార్డు ఇన్చార్జ్ మాదంశెట్టి చిన్న తల్లి నీలాబాబు ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ విజయానికి కష్టపడి పని చేసిన నాయకులకుకార్యకర్తలకు అభినందన కార్యక్రమం జరిగింది. పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ వార్డ్ ఇన్చార్జి నీలాబాబు మాట్లాడుతూ 84 వ వార్డు పరిధిలో 18 బూత్ లు ఉన్నాయని అన్ని బూత్ లలో జనసేన బిజెపి అభ్యర్థులకు వైసీపీ అభ్యర్థుల కంటే ప్రతి రౌండ్లో ఆధిక్యత రావడం జరిగిందని, మొత్తంగా 84 వ వార్డు పరిధిలో ఉన్న అన్నిటిని కలిపి 6080 ఓట్లు మెజారిటీ సాధించామని ఇది ఎంతో గర్వంగా ఉందని దీనికి మా పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి సమిష్టి నాయకత్వంతో సాధించగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు తలారి ప్రసాదు కోట్ని రాంబాబు సుగ్గు రామారావు ఏనుగులు శ్రీను రోకళ్ళ తాతారావు అలంక భోగేశు బత్తుల శ్రీనివాసరావు పాండూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల బదిలీలపై నిరాధార ఆరోపణలు- ఖండించిన బొత్స సత్యనారాయణ!

విజయనగరం: రాష్ట్రంలోని పాఠశాల విద్యా శాఖ పరిధిలో గతంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం, దరిమిలా దానిపై ఆరోపణలతో పత్రికలు వార్తాంశాలు ప్రచురించాయి. నాపై వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తూ ప్రచురితమైన వార్తాంశాలు పూర్తిగా అవాస్తవం, అభూత కల్పనలతో నా వ్యక్తిత్వ సహనానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఎన్నికలకు ముందు నుంచీ కూడా ఇవే ఆరోపణలతో అనేక సార్లు వార్తలు ప్రచురించగా, అప్పుడే ఖండించిన విషయాలను మీకు గుర్తు చేస్తున్నాను.ఇప్పుడు మరోసారి ఖండిస్తున్నాను, గర్హిస్తున్నాను.

కొంత మంది ఉపాధ్యాయులు తమ ఆరోగ్య, కుటుంబ ఇతరత్రా ఇబ్బందులు, వివిధ వ్యక్తిగత సమస్యల రీత్యా బదిలీలు కోరుకుంటూ అర్జీ పెట్టుకోవడం జరిగింది. వాటిని పూర్తి పారదర్శకంగా పరిశీలించి క్షేత్ర స్థాయి నుంచి నివేదికలు తెప్పించుకున్న తరువాతనే అప్పట్లో నిర్ణయం తీసుకోవడమైనది.

ఈ నేపథ్యంలో ఫలితాలు వెలువడిన వెంటనే ఈ బదిలీలు నిలిపేయాల్సిందిగా సంబంధిత అధికారులను నేనే స్వయంగా కోరడం జరిగింది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం వస్తున్న నేపథ్యంలో ఈ విషయంలో వారు తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవచ్చు. బదిలీల కోసం అర్జీచేసుకున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిగణలోకి తీసుకుంటారా? లేదా? అన్నది కొత్త ప్రభుత్వం ఇష్టం. వాస్తవాలు ఇలా ఉంటే బదిలీల కోసం లంచాలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అలాంటి తప్పుడు పనులు చేయాల్సిన అగత్యం, అవసరం మాకు లేవు.

## ఎన్నికలు విజయవంతం - అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సాధారణ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అన్నారు. సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించ డంలో పనిచేసిన, సహకరించిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టరు అభినందనలు తెలిపారు. గురువారం రాత్రి ఎన్నికల విధులలో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖతో సహా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసారని, వారికి శాఖాపరంగా, వ్యక్తిగతంగా అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేసారని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడం చాలా సంతోష దాయకమని ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతి ఉద్యోగికి అభినందనలు తెలిపారు. మీడియా చక్కటి సహకారాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, సీతంపేట ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి శుభం బన్సల్, జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, పార్వతీపురం ఆర్ డి ఒ కె. హేమలత, పాలకొండ ఆర్ డి ఒ వి.వి.రమణ, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షరోన్, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి విజయంతో మొక్కులు తీర్చు కుంటున్న కార్యకర్తలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణం టిడిపి గెలుపుని పురస్కరించుకొని అత్యధిక ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలో, మరియు పార్వతీపురం నియోజకవర్గంలోను బోనెల విజయచంద్ర గెలుపుకు మొక్కులు చెల్లించుకుంటున్న పార్వతీపురం పట్టణ వాసులు 27వ వార్డు పుసర్ల సాయిరాం, ఆధ్వర్యంలో నాలుగు రోడ్లు రోడ్లు కూడలి వద్ద భవాని మాత దేవాలయంలో 301 టెంకాయలుకొట్టిన టిడిపి నాయకులు సీతారాం, పట్టణ కౌన్సిలర్లు కోలా మధు, బడే గౌరీనాయుడు, మజ్జి వెంకటేష్ జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో జరిగింది.

## Hospitals in Visakhapatnam (Vizag)

**Hospital & Address with Phone Numbers**

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546

**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

## విశాఖ రెస్టారెంట్‌లు

1. వింటీస్ ఫ్యామిలీ రెస్టారెంట్, బీచ్ రోడ్డు
9848113366, 8985113366
2. హోటల్ న్యూ అనుపమ గ్రాండ్, మిథిలాపురి కాలనీ
9701874255, 9491400500
3. రెడ్ స్పైస్.. ది ఫుడ్ హౌస్
9849700112
4. సన్‌రైస్ రెస్టారెంట్, రుషికొండ
7674888978, 8374298989
5. అతిథి ఇన్, న్యూ రేసపువానిపాలెం
0891 2727567
6. బెస్ట్ వెస్టన్, గాజువాక
929500521
7. దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2717300 - 305
8. అమరావతి హోటల్స్ & రిసార్ట్స్ డాబాగార్డెన్స్
98667 96491
9. ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్
0891 6688444
10. శ్రీ సాయిరాం పార్లర్, ద్వారకానగర్
0891 9763173
11. వాసన్ పోలి, సర్క్యూట్ హౌస్ ఎదురుగా
88859 79799
12. హోటల్ ఆల్ఫా, జగదాంబ
0891 2761818
13. హోటల్ దసపల్లా, జగదాంబ జంక్షన్
0891 2564825
14. హోటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2564444
15. హోటల్ కృష్ణ టవర్స్, రైల్వే న్యూకాలనీ
93955 54158
16. హోటల్ మేఘాలయ, ఆశీలమెట్ట
0891 2755141
17. ఆరెంజ్ హోటల్, సరస్వతి పార్కు జంక్షన్
0891 2515151
18. క్వాలిటీ ఇన్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6662666
19. రాయల్ పోర్టు హోటల్, ఆశీలమెట్ట
0891 6622888
20. సరోవర్ హోటల్, ద్వారకానగర్
0891 2755995
21. హోటల్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6668666

# పవన్ కాదు తుఫాన్ పవన్ కళ్యాణ్ ని కొనియాడిన మోదీ



దిల్లీ: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ కాదు తుపాను అని ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాది రాష్ట్రాల గురించి ప్రస్తావించిన సందర్భంగా ఏపీ నేతలను కొనియాడారు.

ఈ రోజు పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. కూటమి లోక్‌సభా పక్షనేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. భాగస్వామ్య పార్టీలు దీనికి మద్దతు పలుకుతూ మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఏపీలో దక్కిన విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయం సాధించామన్న ఆయన..ఆ సమావేశంలోనే ఉన్న పవన్‌ను అభినందించారు.

# ప్రతిష్ఠాత్మకంగా ప్రిజం -10 ప్రాజెక్ట్ అమలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రిజం -10 ప్రాజెక్ట్ ను పరిశీలించేందుకు డిల్లి నుంచి కమిటి జిల్లాకు శుక్రవారం విచ్చేసింది. క్షేత్ర స్థాయిలో అమలు చేస్తున్న పరిస్థితిని కమిటీ పరిశీలిస్తుంది. కమిటీ సభ్యులుగా డి ఓ పి టీ డైరెక్టర్ మొలాయ్ శాన్యాల్, బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ ( సిపిడి) సుదర్శన్ భగత్ జిల్లాకు చేరుకున్నారు. శనివారం గ్రామాల్లో పర్యటించనున్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. జిల్లాలో ప్రిజమ్ -10 ప్రాజెక్ట్ అమలు, ఆవశ్యకత, పురోగతి విధానాన్ని వివరించారు. గిరిజన గ్రామాల్లో రక్త హీనత పై అవగాహన, ప్రభుత్వం



అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందే విధంగా చేపట్టిన చర్యలపై స్పష్టంగా తెలియజేసారు. మహిళలకు గర్భం దాల్చిన నుంచి ప్రసవం వరకు సచివాలయం సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, డి అర్ డి ఎ,ఐసిడిఎస్ లతోపాటు ఒక దత్తత అధికారితో ఎనీమియా యాక్షన్ కమిటీ నియమించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్త హీనత లోపం నియంత్రణకు దృష్టి సారించామని చెప్పారు. ప్రిజం -10 కార్యక్రమం ద్వారా మాతా, శిశు మరణాలు నియంత్రణకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని లక్ష్య సాధన దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా పది సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులు మృత్యువాత పడకూడదనే ధ్యేయంతో ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తున్నామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, ఇప్పటికే మంచి మార్పులు గమనించామని, రానున్న రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించగలమని ఆయన చెప్పారు.

# ఆహార భద్రత అందరి బాధ్యత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆహార భద్రత అందరి బాధ్యత అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ రామచంద్ర మూర్తి పిలుపునిచ్చారు. ఎం వి పి కాలనీలోని ఎఎస్ రాజా వుమెన్స్ జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రతా దినోత్సవం జూన్ 7వ తేదీన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గడిచిన పది రోజులు గా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒతో పాటు విభిన్న స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చెయ్యాలి అని కోరారు. ఎకో వైజాగ్ ను జయప్రదం చేయాలని, ప్రకృతి ఆధారిత పంటలు ఆహారంగా తీసుకోవాలన్నారు.

ఎఎస్ రాజా వుమెన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కాసు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, ప్రతి సంవత్సరం 4,20,000 మంది ప్రజలు కేవలం ఆహారం వల్ల కలిగే వ్యాధుల కారణంగా మరణిస్తున్నారన్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవంని ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలనే ఆలోచనను సూచించిందని, అప్పటి నుండి 150 కంటే ఎక్కువ దేశాల్లో ఇది ప్రతి సంవత్సరం నిర్వహించడం జరిగుతుందన్నారు. ప్రతి విద్యార్థి




పర్యావరణ హితంగా జీవించాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

ఎస్ వివిపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కలుషిత ఆహారం వల్ల ప్రజలు పదిమందిలో ఒకరు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. 200 పైగా కలుషిత ఆహారం తినడం వల్ల వ్యాధులు వస్తున్నాయన్నారు. 40 శాతం మంది ప్రజలు, 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు తాము తినే అనారోగ్యకరమైన ఆహారం వల్ల వ్యాధుల బారిన పెడుతున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఊర్మిళ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థీ ఒక లక్ష్యం పెట్టుకుని ఆ గోల్ ను సాధించడానికి కృషి చెయ్యాలి అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం నవంబర్ 1979లో జరిగిన ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ యొక్క 20వ సాధారణ సమావేశంలో సభ్య దేశాలచే స్థాపించబడింది న్నారు.

ఈ కార్యక్రమంలోఎ ఎస్ రాజా వుమెన్స్ జూనియర్ కళాశాల టీచింగ్ ఫ్యాకల్టీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం లు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్ జి ఒ వాలంటీర్లు రవి తేజ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం కళాశాల ప్రాంగణంలో ప్రపంచ శాంతి కోసం శాంతి కపోతాలను గాలిలోకి ఎగుర వేశారు. ప్లకార్డులతో పర్యావరణాన్ని పరిరక్షించాలి, ఎకో వైజాగ్ ను విజయవంతం చేయాలి, ఆహార భద్రత ను కాపాడాలి, ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి అని స్లోగన్స్ తో ఉన్న ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.



# వేడుకగా దుర్గాలమ్మ పండుగ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 1వ డివిజన్ చిట్టివలస బొగ్గురోడ్ వద్ద కొలువై ఉన్న దుర్గాలమ్మ పండుగ శుక్రవారం వేడుకగా జరిగింది.ఉత్సవ కమిటీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో తెల్లవారుఝామునుండే భక్తులు ముఖ్యం గా మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమలు, గాజులు, ఫలాలు మిఠాయిల తో అమ్మవారి ఆలయం కు చేరుకొని దుర్గాలమ్మకు సమర్పించుకొని అమ్మవారిని దర్శించుకొన్నారు. అనంతరం చిట్టివలస, సంతపేట, కొత్తపేట, విల్సన్ పేట, వెలంపేట, కొండపేట, గొల్లవీధి, ఆదర్శనగర్, కుమ్మరివీధి తదితర ప్రాంతాలనుండి అమ్మవారి దర్శనం కు వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లు షామియానాలు, తాగు నీరు, మజ్జిగ ప్రసాదాలను అందు బాటులో ఉంచారు.

అమ్మవారిని దర్శించుకొన్నావారిలో సంతపేట కొత్తమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు రంగూరి సీతారాం దొర( రాంబాబు), తెలుగుదేశం నాయకులు పిట్ట సురేష్, ఎర్నింటి శ్రీను, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపుదలకు వేసవి శిబిరాలు దోహదం : డి.పి.ఆర్.ఓ. రమేష్



**విజయనగరం:** జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయంలో 24 రోజుల పాటు విద్యార్థుల కోసం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, కంప్యూటర్ లపై ప్రాథమిక స్థాయి అవగాహన కల్పించడం, సంగీతం, చిత్రలేఖనం వంటి అంశాల్లో యీ రంగాల్లోని నైపుణ్యత గలవారితో ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులు తాము శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేంద్ర గ్రంథాలయంలో ప్రదర్శించారు. విద్యార్థిని షణ్ముఖప్రియ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బాలలు పలు గీతాలను ఆలపించడంతోపాటు నృత్య ప్రదర్శనలు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో 24 రోజుల శిక్షణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు రాజశేఖర్, ఈశ్వర్, నృత్య సంగీత శిక్షణ ఇచ్చిన షణ్ముఖప్రియలకు యీ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్, వయోజనవిద్య ఉప సంచాలకులు సోమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

యీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. రమేష్ మాట్లాడుతూ పిల్లలో సృజనాత్మక శక్తి పెంపొందించేందుకు, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. విద్యాసంస్థల్లో పూర్తిగా పాఠ్యాంశాలు నేర్చుకోడానికి మాత్రమే పరిమితమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి శెలవులను తమకు ఆసక్తిగల అంశాల్లో తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొనేందుకు విద్యార్థులు వినియోగించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. యీ శిబిరాన్ని నిర్వహించిన గ్రంథాలయ సంస్థను అభినందించారు. వయోజనవిద్యాశాఖ డి.డి. సోమేష్ మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమాజంలో వారికి గుర్తింపు ఇస్తుందని విద్యార్థులకు సూచించారు. టి.వి., మొబైల్ ఫోన్ వంటి వాటిపై తమ సమయాన్ని వృధా చేయకుండా విద్యపై అధికంగా దృష్టి పెడితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు వుంటుందన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు ఆచారి తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు.

# కూటమి విజయంతో ఏయూకి మహర్దశ

## టీడీపి సీనియర్ నేత చోడె పట్టాభిరాం!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి విజయంతో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆంధ్రా విశ్వ విద్యాలయానికి మహర్దశ రానుందని టిడిపి సీనియర్ నాయకుడు చోడె పట్టాభిరాం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆంధ్రా విశ్వ విద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఈ మేరకు సంబరాలు చేసుకుని కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరెన్నికగన్న చదువుల తల్లి ఆంధ్రా విశ్వ విద్యాలయం దేశానికి ఎందరో మహానుభావులను అందించి దేశ సేవలో తరిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అటువంటి ఉన్నత విద్యానిలయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉన్నత స్థానంలో నిలుపుతామన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండరాదన్నారు. ఇప్పటికే ఉన్న నాయకుల విగ్రహాలను తొలగించి వాటి స్థానంలో సరస్వతి దేవి విగ్రహాలను ప్రతిష్టిస్తామన్నారు. ఇంతవరకు తెలుగుదేశం సానుభూతి పరులను పలు ఇబ్బందులకు గురిచేసారన్నారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు టిడిపి సీనియర్ నాయకుడు పీతల అమరేంద్ర, బొట్టా వెంకట రమణ, మూర్తి యాదవ్, శ్రీనివాస రెడ్డి, కాళ్ళ శంకర్, చిన్నిపిల్లి నరేంద్ర, ఖాదర్ యాసిన్ బాబా, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రు రికార్డు సమం చేయనున్న నరేంద్ర మోదీ జి

## ఎన్డిఏ అధినేతగా మోదీజీ ఏక గ్రీవ ఎన్నిక పై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం మొట్ట మొదటి దేశ ప్రధాన మంత్రి నెహ్రు రికార్డు ను వికసిత్ భారత్ నిర్మాత నరేంద్ర మోదీ సమం చేయబోతున్నారని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు పేర్కొన్నారు, ఎన్డిఏ అధినేత గా నరేంద్ర మోదీ జీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం పాడేరు బీజేపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా మోదీ అద్భుత విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు, అనంతరం అయన మాట్లాడుతు నరేంద్ర మోదీ నేత్రుత్వం లో దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందిందని కొని యాడారు, కరోనా వంటి మహమ్మారికి ప్రపంచ దేశాలు సైతం బయపడగా నరేంద్ర మోదీ జీ భారత దేశం లోని వైద్య బృందం తో కోవిడ్ వ్యాక్సిన్ తయారు చేయించి 120 కోట్లకి పైగా ప్రజలకి ఉచితం గా అందజేసి కరోనా రక్కసినీ ప్రారదోలరని అన్నారు, ఇదే కాక సుమారు 100 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ అందజేసి ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతిని పెంచారని అన్నారు, దేశ సరిహద్దు భద్రతను పెంచడమే కాక సర్జికల్ స్ట్రైక్ వంటి దాడులతో శత్రు దేశాలకు ముచ్చెమటలు పట్టించారని, అభినందన్ వంటి జవాన్ ను అలాగే విదేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకురావటం లో మోదీ జీ ప్రపంచ దేశాల మైత్రి ఉపయోగ పడిందన్నారు, మేక్ ఇన్ ఇండియా వంటి సంస్కరణలు, పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దిశగా పాలన కొనసాగించడమే కాకుండా అయోధ్య వంటి దేశ వారసత్వ సంపాదను పునరుజ్జీవం చేయడం లో అయన ఆలోచన కు సలాం చెయ్యాలని అన్నారు,స్వాతంత్ర దేశ చరిత్ర లో ఒక ఆదివాసీ మహిళను దేశ రాష్ట్ర పతిగా చేసిన ఘనత మోదీ మరియు బీజేపీ పార్టీల గొప్పతనం అన్నారు, దేశం లో ఉన్న ప్రతి మారుమూల గిరిజన గ్రామాలు నేడు అభివృద్ధి చెందాయంటే అది మోదీ జీ విజన్ అని అన్నారు, ఇక మూడో సారి ప్రధాన మంత్రి కాబోతున్న నరేంద్ర మోదీ గారికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపి దేశం లో మరిన్ని సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రపంచ దేశాల్లో విశ్వగురువు గా చెయ్యాలన్నా మోదీ జీ కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష నెరవేరాలని ఆశించారు,ఎన్డిఏ కూటమి లో ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు అలాగె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గెలిచినా ఎన్డిఏ ఎంపి, ఎంఎల్ఏ లకు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాఘవేంద్ర రావు,ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవి కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, జిల్లా కోశాది కారి కే ఆనంద్,కే రాంబాబు,మహిళా నేతలు మఠం శాంత కుమారి శ్రీ లక్ష్మిభాగ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వేమన,బీజేపీ జిల్లా కార్యదర్శి వీ అబ్బులు, త్రినాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏయూ విద్యార్థుల చిత్రకళ ప్రదర్శన ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం చిత్రకళా విభాగంలో బిఎఫ్ఏ, ఎంఎఫ్ఏ చివరి సంవత్సరం విద్యార్థులు తమ కోర్సులో భాగంగా తయారు చేసిన వివిధ చిత్రాలు, శిల్పాలతో ఏర్పాటు చేసిన చిత్ర కళాప్రదర్శనను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ శుక్రవారం ప్రారంభించారు. శివాజిపాలెంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఎంతో సృజనాత్మకంగా ఆలోచన చేస్తూ వైవిధ్యమైన మాధ్యమాలను ఉపయోగించి చిత్రాలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, విభాగాధిపతి సింహాచలం, పూర్వ ఆచార్యులు ఆచార్య వి.రమేష్, ఆచార్య మహేశ్వర దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషిల ఆశీర్వాదం తీసుకున్న మోదీ



ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ఎన్డీయే నేతలు శుక్రవారం తెలియజేశారు. ఎన్డీయే పక్ష నేతగా మోదీ ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో నేతలు వెళ్లి రాష్ట్రపతిని కలిశారు.

కాగా రాష్ట్రపతిని కలవడానికి ముందు నరేంద్ర మోదీ బీజేపీ కురువృద్ధులు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను కలిశారు. వారి నివాసాలకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. తొలుత ఎల్‌కే అద్వానీ ఇంటికి, ఆ తర్వాత జోషి నివాసానికి ఆయన వెళ్లారు. అలాగే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి కూడా వెళ్లి ఆయనను మోదీ కలిశారు. ఇదిలావుంచితే జూన్ 9న సాయంత్రం 6 గంటలకు దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# ఒకే సెంటర్‌లో ఆరుగురికి ఫస్ట్ ర్యాంక్.. దర్యాప్తు చేయాల్సిందే: ప్రియాంక

**దిల్లీ:** నీట్-2024 ఫలితాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని వెంటనే దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలుత నీట్ ప్రశ్నాపత్రం లీకైందన్న ఆమె... ఇప్పుడు ఫలితాల్లోనూ కుంభకోణం జరిగినట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. ఈమేరకు తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు ఆమె చెప్పారు. వీటన్నింటినీ నివృత్తి చేయాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.



మరోవైపు నీట్ ఫలితాల వెల్లడి తర్వాత పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంపై ప్రియాంక దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నీట్ పేపర్ లీకేజీ ఆరోపణలపై అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట మాడుతోందని విమర్శించారు. "లక్షలాది మంది విద్యార్థుల గోడును ఈ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోంది. నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు జరిగాయని పదేపదే మొత్తుకుంటున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. దర్యాప్తు చేపట్టి వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?" అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.

నీట్ పరీక్ష ఫలితాలపై పలువురు అభ్యర్థులు, తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. జూన్ 4న వెలువడిన నీట్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. అందులో ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురికి 720కి 720 మార్కులు రావడం గమనార్హం. మరోవైపు నీట్ పరీక్ష పేపర్ లీకైనట్లు వార్తలు గుప్పుమన్నాయి. అయితే, దీనిని తప్పుడు ప్రచారంగా ఎన్‌టీఏ కొట్టి పారేసింది. మే 5న సాయంత్రం 4 గంటల సమయంలో ప్రశ్నపత్రం ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ సమయానికే దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పరీక్ష మొదలైపోయిందని, అందువల్ల ప్రశ్నపత్రం లీక్ కాలేదని క్లారిటీ ఇచ్చింది.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.